తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

శుక్రవారం

25 జూలై 2025

పేజీలు : 10



# తెలంగాణకు బ్రాడ్ అంబాసిడర్ కేటీఆర్

**వనపర్తి,జూలై24(జనంసాక్షి):** సమకాలీన సామాజికాంశాలపై స్పష్టమైన అవగాహన కలిగిన కేటీఆర్ ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణకు బ్రాడ్ అంబాసిడర్‌గా నిలుస్తారని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కితాబునిచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల.తారక రామారావు జన్మదిన వేడుకలు గురువారం నిరంజన్ రెడ్డి స్వగృహంలో బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి కె.టి.ఆర్ దినం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ, ప్రజల సమస్యలను ఎండగడుతూ నేటి ప్రభుత్వాన్ని నిలదీస్తున్న కె.టి.ఆర్ భవిష్యత్తు తెలంగాణ నాయకుడని స్పష్టం చేశారు. అంతకుముందు మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ ఆధ్వర్యములో స్థానిక వెంకటేశ్వరస్వామి దేవాలయములో కెటిఆర్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అర్చన,ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్లు నాగన్న యాదవ్,కంచ రవి, గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్ అలి, నాయకులు నీలస్వామి, జోహేబ్ హుసేన్, మందరాము తోట శ్రీను, వజ్రాల రమేశ్, నందిమల్ల రమేశ్, మోహన్ నాయి, ఆరిఫ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ◆ ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**ఆర్ కిషోర్ అధ్యక్షన ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు**

**మానవపాడు, జూలై 24 (జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా, ఉండవెల్లి మండల పరిధిలోని.. అలంపూర్ చౌరస్తాలోని. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ కిషోర్ కార్యాలయంలోని బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కల్వకుంట్ల కెసిఆర్ తనయుడు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా గురువారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అలంపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్.కిషోర్ కేక్ కట్ చేసి కేటీఆర్కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మిగతా 7లో..

### మెటల్ కుంట రోడ్డుకు

# కానరాని కనీస మరమ్మతులు

## - 1.5 కిలో మీటర్ రోడ్డులో 200లకు పైగా గోతులు





**న్యాల్ కల్, జూలై 24 (జనం సాక్షి) :** ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు మారిన దశాబ్ద కాలానికి పైగా ఆ రోడ్డు దుస్థితి మాత్రం మారడం లేదు. కనీస మర మ్మతులు చేపట్టడంలో పాలకులు దృష్టి సాధించకపో వడం ప్రయాణికులు, వాహన చోదకులకు పెను శాపంగా మారింది. అధ్వా న్నమైన రోడ్డును కనీస మర మ్మతులు చేపట్టా లని పలు మార్లు పాలకులు, అధికారులకు మొరపెట్టు కున్న ఫలితం లేకుండా పోయింది. పాలకుల నిర్లక్ష్యంతో అనునిత్యం తీవ్ర భయాందోళనతో ప్రయాణాలు కొనసాగుతున్న మెటల్ కుంట రోడ్డు దుస్థితిపై "జనం సాక్షి" ప్రత్యేక కథనం..

**పెను ప్రమాదకరంగా మెటల్ కుంట రోడ్డు**

న్యాల్ కల్ మండలం, జహీరాబాద్ – బీదర్ రోడ్డు మార్గాన మెటల్ కుంట గ్రామానికి గల జిల్లా పరిషత్ రోడ్డుపై అడుగడుగునా ఏర్పడ్డ గోతులు అత్యంత పెను ప్రమాదకరంగా మారాయి. కేవలం బీదర్ రోడ్డు నుండి మెటల్ కుంట గ్రామానికి వెళ్లే 1.50 మీటర్ దూరంలో గల రోడ్డుపై దాదాపు 200కు పైగా ప్రమాదకర గోతులు ఏర్పడ్డాయి. మెటల్ కుంట గ్రామం మీదుగా కల్ బేమల్, బసంతపూర్, రాజోళ గ్రామాల వీధిగా బీదర్ పట్టణానికి వందల సంఖ్యలో ప్రయాణికులు, వాహన చోదకులు అనునిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఉన్నత విద్య, స్వయం ఉపాధి, వ్యాపారం, క్రయ విక్రయాలు, ఆసు పత్రులు, తదితర అవసరాల కోసం పలు గ్రామాలకు చెందిన విద్యార్థినులు, యువ కులు, రైతులు, కూలీలు, తదితరులు న్యాల్ కల్, గంగువార్, మిర్జాపూర్ (బి), హద్దు నూర్, జహీరాబాద్, బీదర్, తదితర ప్రాం తాలకు మెటల్‌కుంట రోడ్డు మార్గం ద్వారానే రాకపోకలు కొనసాగిస్తుంటారు. చిన్నపాటి వర్షం కురిసింది అంటే చాలు రాకపోకలకు మరింత పెను ప్రమాదకరంగా మారింది. మోకాలు లోతు పడ్డ గోతుల్లో వర్షం నీరు చేర డంతో వాహన చోదకులు తరచుగా ప్రమా దాల బారిన గురవుతున్నారు. జిల్లా, స్థానిక ఉన్నతాధికారులకు కనీస మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన, మొర పెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందని ప్రయాణికులు, వాహన చోదకులు పాలకులు, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కనీస మరమ్మతులు చేపట్టండి**



మెటల్ కుంట గ్రామం నుండి బీదర్ ప్రధాన రోడ్డు వరకు రోడ్డుపై ఏర్పడ్డ అత్యంత ప్రమా దకర గోతులను కనీస మరమ్మతులు చేపట్టండి. రోడ్డుపై మోకాలు లోతు ఏర్పడ్డ గోతులతో ప్రయాణం సాగించడం పెను ప్రమాదకరంగా మారింది. చిన్నపాటి వర్షం కురిసిన, చీకటి పడిన ఆ రోడ్డు మార్గాన ప్రయాణం సాగిం చడం కష్టతరంగా మారింది. అధికార, విపక్ష పాలకులు, జిల్లా, మండల ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించిన నేటికీ కనీస మరమ్మతులు చేపట్ట లేకపోయారు. పాలకులు, అధికారులు దృష్టి సారించి ప్రయాణికులు, వాహన చోదకులు ప్రమాదాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలి.

**- రవి, రైతు, మెటల్ కుంట గ్రామం**

# సహ చట్టంపై అవగాహన ఉండాలి

**◆ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**◆ 29న రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ల జిల్లా పర్యటన**



**మెదక్ జిల్లా బ్యూరో, జూలై 24 (జనం సాక్షి):** సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టం గురించి పౌర సమాచార అధికారులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రిసోర్స్ పర్సన్ యూసఫ్ అలీ ఆధ్వర్యంలో పౌర సమాచార అధికారులకు గురువారం కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి హాలులో జరిగిన సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29-07-2025న రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ మరియు రాష్ట్ర సమాచార కమిషనర్లు, తెలంగాణ సమాచార కమిషన్, హైదరాబాద్ నుండి మెదక్ వరకు పర్యటన కార్యక్రమం. ఉంటుందన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఒక పిఐఓ ఉంటారని. అతను లేదా ఆమె ప్రజల సమాచార అభ్యర్థనలను స్వీకరించి, వాటికి సమాధానం ఇస్తారని తెలిపారు. సమాచార హక్కు చట్టం గురించి పౌర సమాచార అధికారులు మరింత అవగాహన కలిగి ఉండాలని "దరఖాస్తుదారులకు సమాచారం అందించడం సంబంధిత అధికారుల బాధ్యత" అని ఆయన అన్నారు. నిబంధనలకు లోబడి పౌరులకు సమాచారం అందించడంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు. సదస్సులో, అధికారులు చట్టం వివిధ అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని ముఖ్యం గా పౌరుల నుండి అభ్యర్థనలను స్వీకరిం చడం, సమాచారాన్ని అందించడం, అప్పీళ్లను నిర్వహించడం వంటి విషయాలపై. స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో సమాచార హక్కు చట్టం ప్రక్రియ సజావుగా జరిగేలా చూసుకోవాలి. సమాచార అభ్యర్థన లను సకాలంలో అందించడానికి, ప్రజలకు అవసరమైన సమాచారం సులభంగా అందించడానికి ఈ చట్టం ఉపయోగపడుతు ందన్నారు. జిల్లాలో ఆర్టిఐ పెండింగ్ దరఖా స్తులపై వేగవంతంగా పరిష్కరించాలని కలె క్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహే ందర్, సమాచార హక్కు చట్టం రిసోర్స్ పర్సన్ యూసఫ్ అలీ, ఆర్డీవోలు నర్సాపూర్ మహిపాల్ రెడ్డి తూప్రాన్ జై చంద్రారెడ్డి, మెదక్ రమాదేవి పౌర సమాచార అధికారులు, పోలీస్ యంత్రాంగం పాల్గొన్నారు.



## గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మర్రి

**బిజినేపల్లి జూలై 24 జనం సాక్షి :** నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదారాబాద్లోని సిటీ న్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ కార్యకర్త మలిశెట్టి కృష్ణను మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి గురువారం పరామర్శించి మాట్లాడారు. మెరుగైన చికిత్స కోసం అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు. పార్టీ కార్యకర్తల క్షేమం కోసం వెన్నంటే ఉంటానని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆధైర్యపడోద్దని అన్నారు. ఆయన వెంట పీపీ శ్రీనివాస్ గౌడ్, బీఅర్ఎస్ మండల అధ్యక్షుడు పులేంద్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి, శేఖర్ రావులు ఉన్నారు.

## పాఠశాల పరిసరాలు శుభ్రపరిచిన మున్సిపల్ సిబ్బంది

### జనం సాక్షి ఎఫెక్ట్




**భూత్పూర్ జూలై 24(జనంసాక్షి):**
పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న చెత్తను మున్సిపల్ కార్మికులు శుభ్రం చేశారు. బుధవారం జనం సాక్షి లో స్వచ్ఛత ఏదీ ప్రచురితమైన వార్తపై మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ స్పందించారు. గురువారం ఉదయం మున్సిపల్ కార్మికులు పాఠశాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం పాఠశాల పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారు.

## పంట మార్పిడితో అధిక లాభాలు

### - రావేఫ్ విద్యార్థినిలు

**బిజినపల్లి జూలై 24 జనం సాక్షి:**
రసాయనాలు అధికంగా వాడడం వలన భూమిలో పోషక లోపాలు ఏర్పడి పంట దిగుబడులు తగ్గుతాయని పంట మార్పిడి చేయడం వలన అధిక లాభాలు సాధించవచ్చునని రావే విద్యార్థినిలు రైతులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలోని రైతులకు రావే విద్యార్థులు పంటల పైన అవగాహన కల్పించారు. వర్షాలు అధికంగా పడుతున్న క్రమంలో పొలంలో నీరు నిల్వ లేకుండా తీసివేయాలని వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత మందులను పిచికారి చేసుకోవాలని సూచించారు. వర్షాలు అధికంగా ఉండడం వలన ఆకు తెగులు బెడద ఎక్కువగా ఉంటుందని వాటి నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావే విద్యార్థులు లావణ్య శివాని వర్షా సృజన నందిని వెన్నెల నమిత రమ్య గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రావణ మాసం వచ్చేసింది

- నేటి నుండి ఆరంభం
- నవంబరు వరకు ముహుర్తాలే ముహుర్తాలు
- మోగనున్న పెళ్లిబాజాలు
- పురోహితులు, వ్యాపారస్తుల్లో ఆశలు







**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జులై 24 (జనంసాక్షి):**
శుభకార్యాలకు నెలవైన శ్రావణ మాసం రానే వచ్చేసింది. నేటి నుండి శ్రావణ మాసం ఆరంభం. శుభ కార్యాలు జరుపుకునే వారికి ఆనందం కలగనుంది. ముహుర్తాలు కూడా బాగా ఉండడంతో ఈసారి పెళ్లిబాజాలు ఘనంగా మోగనున్నాయని పురోహితులు చెబుతున్నారు. శుక్రవారం నుండి ఆషాడం వీడి శ్రావణం మొదలు కావడంతో రైతులు, వ్యాపారులు మార్కెట్ పై కొత్త ఆశలు పెట్టుకున్నారు. ఇది ఇలా ఉండగా ఎక్కడికక్కడ అమ్మవారి ఆలయాలను సైతం ముస్తాబు చేస్తున్నారు. మహిళలు పూజలకు సిద్ధమవుతు న్నారు. ఈ సీజన్‌లో వస్త్రాలు, పూలు, పండ్లు, స్వీట్లు, బంగారం, వెండి వస్తువులకు డిమాండ్ పెరగనుంది. వచ్చే ఈ రోజు నుండే శ్రావణ మాసం మొదలుకానుండడంతో శుభ ముహూర్తాల సీజన్ మొదలవుతుంది. నవంబరు వరకూ ఈ సుముహూర్తాల సీజన్ కొనసాగను ంది. ఇక ఈసారి భాద్రపద మాసం మినహా శ్రావణ మాసం మొదలు నవంబరు వరకు ప్రతినెలా ముహూర్తాలు ఉండటం విశేషం.

**ముహుర్తాల తేదీలు ఇవే :**
ఈ నెలలో 26,30,31 తేదీలలో, ఆగస్టులో 1, 3, 5, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 17 తేదీలలో ముహూర్తాలున్నాయి. అలాగే ఆగస్టు 21 నుండి సెప్టెంబరు 21 వరకూ భాద్రపద మాసం. ఇది శూన్యమాసం కావడంతో ముహూర్తాలు లేవు. ఆ తర్వాత సెప్టెం బరులో 28 నుండి ప్రారంభమై 24, 26, 27, 28 తేదీల్లో, అనంతరం అక్టోబరు,నవంబరు నెలల్లో కూడా ముహుర్తాలు రికార్డు స్థాయిలో ఉన్నాయి. ఈ మాసాల్లో ఏకంగా 13 రోజుల చొప్పున శుభ ముహూర్తాలు ఉండటం విశేషం.అక్టోబరులో 1, 2, 3, 4, 8, 10, 11, 12, 22, 24, 29, 30, 31 తేదీలు, నవంబర్ లో 1, 2, 7, 8, 12, 13,15, 22, 23, 26, 27, 29, 30 తేదీలలో శుభ ఘడియలు ఉన్నాయి. అనంతరం డిసెంబరు 8 నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకూ ఇంచుమించు రెండు నెలలపాటు ముహూర్తాలు లేవు.

**పురోహితులు,వ్యాపారుల్లో ఆశలు:**
ఈ సంవత్సరం జూన్ 10 నుండి ఈనెల 8 వరకూ గురు మౌఢ్యమి కావడంతో పెళ్లిళ్లు, గృహ ప్రవేశాలు, ప్రారం భోత్సవాల వంటి ముహూర్తాల్లేవు. ఈనెల 31న పెద్ద ముహూర్తం కావడంతో పెళ్లిళ్లు పెద్ద సంఖ్యలో జరగనున్నాయని పలువురు అనుకుంటున్నారు. గత రెండు నెలలుగా శుభ కార్యాలు లేక ఇబ్బంది పడుతున్న పురోహితులతో పాటు వారికి అనుబంధంగా ఉపాధి పొందే వారికి, వ్యాపారస్తులకు రానున్న కాలం కొత్త ఆశలు రేకెత్తిస్తోంది.

# తూప్రాన్‌లో 34వ అమావాస్య అన్నదానం

### - ఐవిఎఫ్ రాష్ట్ర కోశాధికారి నారాయణ గుప్తా



**తూప్రాన్, జులై 23 (జనం సాక్షి):**
తూప్రాన్‌లో ఆర్య వైశ్య అమావాస్య అన్నదాన కార్యక్రమం గత 34 నెలలుగా సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్టు ఐవీఎఫ్ రాష్ట్ర హక్కుగా అధికారి నారాయణ గుప్తా తెలిపారు. గురువారం మధ్యాహ్నం అమావాస్య అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. అమావాస్య రోజున సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద 34వ అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ తూప్రాన్ వారి ఆధ్వర్యంలో గురువారం స్వర్గీయ కీర్తి శేషులు మాలే చంద్రమ్మ - పెంటయ్య, కీ,,శే,, మునిగాలే అంజమ్మ - రాజయ్య గుప్త, కీ,,శే,, మాలే రాజమణి నర్సయ్య గుప్త, కీ,,శే,, మాలే సీతయ్యల జ్ఞాపకార్థం అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి కోడిప్యాక నారాయణ గుప్త, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పల నరసింహులు జిల్లా ఉపాధ్యక్షుడు కంటాల రాజేశ్వర్ గుప్తా పట్టణ అధ్యక్షుడు,ఉప్పల్ అశోక్ గుప్త, కోడిప్యాక లక్ష్మణ్ రావు గుప్త, గబ్బుల సిద్ధిరాములు గుప్త, మాలే అంజయ్య గుప్త, మాలే వీరేశం గుప్త మాలే శ్రీనివాస్ గుప్త, మునిగల లక్ష్మీ నరసయ్య గుప్తా మాలే నగేష్ గుప్త, మాలే కుమార్ గుప్త, మాలే శ్రవణ్ గుప్త, తూప్రాన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోవూరు శ్రీనివాస్ గుప్త, బుక్క విజయ్ గుప్త, కోడిప్యాక నాగరాజు గుప్త, చంద నారాయణ గుప్త, దేవత శ్రవణ్ కుమార్ గుప్త, నీల నవీన్ గుప్త, కమటాల రాజు గుప్త, పడకంటి పెద్ద శ్రీనివాస్ గుప్త కోడి ప్యాక చిన్ననారాయణగుప్త పెద్దగారి ప్రవీణ్ పొగాకు శ్రీనివాస్ సంతోష్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు చేయూతనందిస్తున్న గవ్వ వంశీధర్ రెడ్డి



**హుస్నాబాద్, జూలై 24 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు గవ్వ వంశీధర్ రెడ్డి గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు స్థాపించి వందలాదిమంది పేద విద్యార్థులకు చేయూతనందిస్తు న్నారని గవ్వ వంశీధర్ యువసేన హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు గడిపే సుజిత్ అన్నారు. గురువారం గవ్వ జన్మదిన సందర్భంగా సుజిత్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ.. పేదలకి, వైద్య సహాయం అందించాలన్న సంకల్పంతో మెగా వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజలకి వైద్యరంగంలో సహాయం అందిస్తున్నారని గుర్తు చేశారు. గవ్వ వంశీధర్ రెడ్డి అనేక ప్రజా సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారి జన్మదినం జరుపుకోవడం సంతోషకరమని భవిష్యత్తులో గవ్వ వంశీధర్ రెడ్డి మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని, వారి వెంటే యువత ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుళ్ళ సృజన్ కుమార్, మారుపక ప్రణయ్, గడిపే రాహుల్, బత్తుల భవన్, జేరిపోతుల సాయి, మంచర్ల భార్గవ్, మోర్ టీంకు, గుళ్ళ సాయి,కనుకట్ల అభిషేక్, శిరవేని రాజ్ కుమార్, శిరవేని చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# తపాలాశాఖ ద్వారా యుపీఐ సేవాలు





**రాజాపూర్, (బాలానగర్), జులై24 (జనంసాక్షి) :** తపాలాశాఖ పట్టణాల నుండి గ్రామాల వరకు, అడవి ప్రాంతాలకు సైతం ఆనాటి నుండి నేటి వరకు సేవలు అందిస్తూనే ఉంది. మరి మారుతున్న కాలానికనుగు ణంగా నూతన సాంకేతిక ఆవిష్కరణలతో పెను మార్పులు చేయబోతుంది. అందులో భాగంగా రాజాపూర్, బాలానగర్ ఉప తపాలా కార్యాలయంలో ఐ.టి 2.0 నూతన సాంకేతిక ఆవిష్కరణ చల్లా రవి కుమార్ ఇన్స్పెక్టర్ పోస్ట్స్ షాద్ నగర్ వారు చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. తపాలాశాఖ ఆధునిక సాంకేతిక సేవలవైపు అడుగులు వేసిందని, ఇతర ప్రైవేటు కొరియర్, బ్యాంకింగ్ కంటే మెరుగ్గా సేవలు అందించేందుకు తపాలా శాఖ ఐటి 2.0 సాంకేతికతను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు.

దీనికి సంబంధిం చిన ఏర్పాట్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తపాలా శాఖ బ్రాంచి, సబ్, ప్రధాన తపాల కార్యాలయాల్లో ఐ.టి 2.0 నూతన సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కరించడం జరిగిందని,అలాగే తపాలా సిబ్బంది అందరికీ ఐ.టి 2.0 శిక్షణ తరగతులు కూడా ఇవ్వడం జరిగింది అని తెలిపారు. నేటి నుంచి ఐ.టి 2.0 కొత్త సాంకేతికతతో ఉత్తరాలతో పాటు, వివిధ పార్సిల్లు, వీపీపీ, సీవోడీ తదితర బట్వాడా సేవలు మరింత వేగవంతం కానున్నాయని, తపాలా శాఖ బ్యాంకింగ్, బీమా డిజిటల్ బలోపేతమే లక్ష్యంగా తపాలాశాఖ అడుగులు వేసిందని తపాలాశాఖ ద్వారా వివిధ పొదుపు పథకాలు అమలు చేస్తున్నారు. తపాలా జీవిత బీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా, ఐపిపిబి యూపీఐ సేవలు, సీనియర్ సిటీజాన్ స్కీమ్ ప్రమాద బీమా సుకన్య సమృద్ధి యోజన పేరిట ఆడపిల్లలకు పొదుపు పథకాలతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2 లక్ష లమందికి ఆసరా పింఛన్లు, మరో 2.50 లక్షలమంది ఉపాధి కూలీలకు బయోమెట్రిక్ వేలిముద్రల ద్వారా పారదర్శక చెల్లింపులు చేస్తున్నారని, నూతన సాంకేతికతను అందిపుచ్చు కొని సేవలు మెరుగుపర్చేలా ఉంటాయని చల్లా రవి కుమార్ ఇన్స్పెక్టర్ పోస్ట్స్ షాద్నగర్ వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ పోస్ట్ మాస్టర్ తులాసన్న, మెయిల్ వొర్సల్ వెంటేశ్వర్లు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ టిబి పరీక్షలు చేసుకోవాలి

**- డాక్టర్లు చందన, విరోజా**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** ప్రజలందరూ ప్రభుత్వ ఏర్పాటు చేసే క్యాంపుల్లో టీబీ, ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని డాక్టర్ చందన, డాక్టర్ విరోజా తెలిపారు. గురువారం నారా యణపేట మండలం తిరుమ లపురం గ్రామంలో టిబి మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతు ప్రజలు తమ ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ఎవరికి ఎలాంటి అనుమానాలు ఉన్న ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యం పొందవచ్చని అన్నారు. డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉంటారనీ వారి దగ్గర పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. వారికి కావాల్సిన మందులు పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రు ల్లో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో టిబి సూప ర్వైజర్ ప్రసాద్ ల్యాబ్ టెక్నీ షియన్ దశరథ్ ప్రసా ద్సుప్రవైజర్ సరస్వతి ఏఎన్ఎం ముస్కాన్ బేగం అనురాధ ఆశా వర్కర్స్ కల్పనా వెంకటేశ్వరి నర్సమ్మ కృష్ణవేణి జయ రేణుక మంజుల పాల్గొన్నారు.

## మా ఉపాధ్యాయుని బదిలీ చేయ్యొద్దు

**- విద్యార్థులు ముక్తాపూర్ రహదారిపై ధర్నా**

**నాగల్గిద్ద జూలై 24 (జనం సాక్షి)** నాగలిగిద్ద మండలం ముక్తాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయుడు రమేష్ ఇరాక్ పల్లి పాఠశాలకు బదిలీ అవ్వడంతో మా ఉపాధ్యాయుని బదిలీ చేయొద్దని గురువారం ఉదయం విద్యార్థులు, విద్యార్థుల తల్లి తండ్రులు ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. రమేష్ సార్ వెళ్ళొద్దంటూ కన్నీరు పెట్టుకోవడం అంతర్నీ కలిచివేసింది. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించేవాడని విద్యార్థులు తెలిపారు. వారికి ఇరాక్ పల్లి బదిలీ చేయగా విద్యార్థులు కన్నీరు కారుస్తూ మా సార్ మాకు బదిలీ చేయకండి పెద్ద సార్లు అని వేడుకున్నారు. అదేవిధంగా మనూరు మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేశ్వర పాటిల్ మాట్లాడుతూ రమేష్ సార్ వెళ్ళిపోవడం బాధాకరం అని పేర్కొన్నారు.



# రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలి

**- లంబాడ హక్కుల సాధనకు లడాయికి సిద్ధం కావాలి**

**- ఎలెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్**

**బిజినేపల్లి జులై 24 జనం సాక్షి :** లంబాడీలు రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలని లంబాడాలు హక్కుల సాధనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో లడాయికి సిద్ధం కావాలని ఎలెచ్పీఎస్ రాష్ట్ర నాయకుడు రాజేష్ నాయక్ కోరా రు. మండల కేంద్రంలో గురువారం జిల్లా లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో లంబాడ జాతికి ప్రభుత్వం ప్రాతినిధ్యం కల్పించేలా రిజర్వేషన్లు అమలు డిమాండ్ చేశారు. ఎజెన్సీ ప్రాంతంలోని బంజారాల అభివృద్ధి కోసం మాద స్థానంలో ఐటీడీఏ ఏర్పాటు చేసి అధిక మొత్తంలో నిధులు కేటాయించి మైదాన ప్రాంతాల మాదిరిగా అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వాని డిమాండ్



చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 అసెంబ్లీ స్థానాల్లో 50 వేలకు పైగా లంబాడ జాతి ఓటర్లు ఉన్న మంత్రి వర్గంలో నలుగురికి అవకాశం కల్పించాలని అన్నారు. ప్రధానంగా దేశవ్యాప్తంగా బంజార జాతి జనాభా 14 కోట్లకు పైగా ఉన్న వారి మాతృభాషను రాజ్యాంగంలోని 8 షెడ్యూల్లో చేర్చి అధికార భాష హోదా కల్పించి గుర్తింపు ఇవ్వాలని అన్నారు. అంద కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్లో లక్షలాది బంజా రాలతో కలిసి వచ్చి ధర్నా చేవదుతామన్నారు. ఈనెల 31న హైదారా బాద్లో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి ఎలెహెచ్పీఎస్ కా ం్య చ ం్ ణ రూపొందించి పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎలెచ్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంగోత్ లక్ష్మణ్ నాయక్, ఉమ్మడి జిల్లా ఇన్ చార్జీలు హన్మానాయక్. శ్రీను నాయక్, రాష్ట్ర కార్యదర్శి గోవిందు నాయక్, తాలూక ఇన్చార్జీ బాబు నాయ టెక్, బాబు నాయక్, పాండు నాయక్, బద్యానాయక్, నార్యానాయక్, తిరుపతి నాయక్, శ్రీకాంత్ నాయక్ తదితరులు ఉన్నారు.



## రైతులకు సరిపడా ఎరువులు సిద్ధం

**- సహాయ వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి**

**తూప్రాన్ జులై జులై 24( జనం సాక్షి):** తూప్రాన్ డిజైన్ లో రైతులకు సరిపడా వీడియో సిద్ధంగా ఉందని యూరియా కొరత లేదని అవసరమైతే ఎంత యూరియా అయిన తెప్పించడానికి సిద్ధంగా ఉన్నామని వ్యవసాయ సహాయ సంచాలకులు సంధ్యారాణి తెలిపారు. తూప్రాన్లు మండల వ్యవసాయ అధికారి గంగుమల్లుతో కలిసి ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన సందర్భంగా తెలిపారు తూప్రాన్ మండలంలోని ఎరువుల దుకాణాలను సహాయ వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి మండల వ్యవసాయ అధికారి గంగమల్లుతో కలిసి తనిఖీ చేశారు. తూప్రాన్ మండలంలోని అన్ని ఎరువుల దుకాణాలలో ఎలాంటి ఎరువుల కొరత లేదని అన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- వడ్వాట్ మాజీ సర్పంచ్ రవీందర్**



**మాగనూరు (జనం సాక్షి)** భారీ వర్షాల వల్ల మండలంలో వివిధ గ్రామాల ప్రజలు అప్రవతంగా ఉండాలని మాగనూరు మండల కాంగ్రెస్ నాయకులు వడ్వాట్ మాజీ సర్పంచ్ జీ.రవీందర్ అన్నారు. వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు వర్షాల వల్ల పిడుగులు పడే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రజలు విద్యుత్ స్తంభాల వద్ద నిలబడకూడదని, కరెంటు సమస్యలు ఉంటే సంబంధిత విద్యుత్ అధికారులకు తెలియజేయలన్నారు. చెట్ల కింద నిలబడటం విద్యుత్ వైర్లకు దగ్గర ఉండటం వల్ల పిడుగులు పడే అవకాశం ఉండి ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఇంటి పరిసరాలలో నీరు నిల్వకుండా చూసుకొని వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలంలో ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, కలుషిత ఆహారం, నీరు తీసుకోకుండా జాగ్రత్త పడాలన్నారు. ఒకవేళ ఎవరికైనా జ్వరం మలేరియా వ్యాధులు వస్తే సంబంధిత గ్రామాల్లోని ప్రభుత్వ దవఖానాలో వైద్యులను సంప్రదించాలని కోరారు.

# గుట్టలపై విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు అపాలి

**ఊర్కొండ జులై 24, (జనం సాక్షి)** నాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండ మండల కేంద్రంతోపాటు ఊర్కొండ పేట శివారులోని గుట్టలపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారుల దాడులను వెంటనే అపాలని డిమాండ్ చేస్తూ ఊర్కొండ నయాబ్ తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. గుట్టలపై పని చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న తరుణంలో ఆధునిక టెక్నాలజీ అయినటువంటి విద్యుత్ తో నడిచే యంత్రాల ద్వారా రాతి కడిలు కట్టింగ్ చేసుకొని జీవిస్తున్నామని అన్నారు. వాటిపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారుల దాడులు చేయడం సమంజసం కాదని వారు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ కొమ్ము రాజయ్య, వడ్డెర ప్రతినిధులు ఉన్నారు.






## మైనర్ బాలికను రెస్క్యూ చేసి కాపాడిన షీ టీం

**- నాగర్ కర్నూలు జిల్లా షీ టీంను ప్రశంసించిన జిల్లా ఎస్పీ**

**నాగర్ కర్నూల్ ఆర్సీ, జూలై 24 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లాలో పెద్దకొత్తపల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(14) తన తల్లిదండ్రులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని లక్కవరం పరిధిలో గుంపు మేస్త్రి కింద పని చేయడానికి వెళ్లారు. గత కొన్ని రోజుల క్రితం వారు అక్కడి నుండి తమ సొంత గ్రామానికి వచ్చేసారు. అయితే మైనర్ బాలికను పంపించకుండా గుంపు మేస్త్రి అక్కడే పెట్టుకోవడంతో బాలిక తల్లిదండ్రులు నాగర్ కర్నూల్ షీ టీంను ఆశ్రయించారు. దీంతో కేసును అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ సీరియస్‌గా తీసుకొని ఆంధ్రాలో ఉండే పోలీసు అధికారులతో మాట్లాడారు. బాలిక ఉన్నటువంటి ప్రదేశానికి పోలీసు బృందాన్ని పంపించి బాలికను రెస్క్యూ చేశారు. అనంతరం అక్కడి సఖి సెంటర్లో ఉంచిన అనంతరం నాగర్ కర్నూల్ ఎస్పీ కార్యాలయంకి తీసుకువచ్చారు. నాగర్ కర్నూల్‌కు తీసుకువచ్చిన అనంతరం బాలల సంరక్షణ అధికారులకు బాలికను అప్పజెప్పారు. దీంతో బాలిక తల్లిదండ్రులు షీ టీం బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జిల్లా షీ టీం ని జిల్లా ఎస్పీ ప్రశంసించారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

**- ఉపాధ్యాయ సంఘాల నేతలు తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేత**

**నంగునూరు, జులై 24 (జనం సాక్షి) :** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వివిధ రకాల ఉపాధ్యాయుల సమస్య పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల నాయకులు గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నంగునూరు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం దశల వారిగా నిర్వహించే పోరాటంలో భాగంగా గురువారం వినతి పత్రం అందజేసినట్లు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తెలిపారు. పెండింగ్లో ఉపాధ్యాయుల బిల్లులను మంజూరు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పదోన్నతులు, బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు ఎస్. కనకయ్య, పొన్నమల్ల హరికృష్ణ, కె.రవి, ఎం.సుశీల, పి.రాజు, డీటీఎఫ్ నాయకులు ఎనగందుల మనీష్ కుమార్, యూటీఎఫ్ నాయకులు జి.గోవర్ధన్, దేవులపల్లి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## పాండురంగ విఠలేశ్వర మందిరంలో ఆషాఢ మాసం ముగింపు మహోత్సవం





**రాయికోడు, జులై 24 (జనం సాక్షి)** మండల కేంద్రమైన రాయికోడ్‌లోని శ్రీ రుక్మిణి సమేత పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో నెల రోజుల నుండి భజన కీర్తనలు నిర్వహిస్తూ గురువారం ఘనంగా ఆషాడ మాసం ముగింపు మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీరుక్మిణి సమేత పాండు రంగడికి అర్చకుల వేద మంత్రోచ్చరణలతో అభిషేకం చేసి, పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంథరం పిల్లలు, పెద్దలు, మహిళలు భగవంతుని నామస్మరణతో భజన చేసుకుంటూ హనుమాన్ మందిరంకు వెళ్లి ఆంజనేయస్వామికి చందనం పెట్టి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. హనుమాన్ మందిరంలో, పాండురంగ మందిరంలో పిల్లలు ఎంతో ఉత్సహంతో ఉట్టి కొట్టారు. తదనంతరం శ్రీరుక్మిణి సమేత పాండురంగడికి మహా హారతి ఇచ్చి తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

**కళాకారులచే భజన కీర్తనలు**

ఆషాడం మాసం ముగింపు సందర్భంగా వివిధ గ్రామాల కళాకారులచే దేవాలయంలో బుధవారం రాత్రి అంతా భజన కీర్తనలు నిర్వహించారు కళాకారులు ఆంజనేయులు యోసుపూర్, విశ్వనాథం సింగూరు, కె వీరన్న గోపాల్, జంబిగి, సిద్దన్న రాజు మాందాపూర్, తదితర గ్రామాల భక్తులచే భజన కీర్తన నిర్వహించి జాగరణ చేశారు భజన కళాకారులకు వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి శాలువాతో ఘనంగా సన్మానించారు. వివిధ గ్రామాల భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ సన్నిధిలో ఉత్సవ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు.

**భక్తులతో కిటకిటలాడిన వీరభద్రేశ్వర ఆలయం**

శ్రావణ అమావాస్య ప్రారంభం సందర్భంగా మండల కేంద్రమైన రాయికోడ్ లోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయానికి వర్షం సైతం లెక్కచేయకుండా భక్తులు ఉదయం నుండి బారులు తీరారు. కర్ణాటక మహారాష్ట్ర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం దేవాలయం తో పాటు చిమ్నాపూర్ హనుమాన్ మందిర్‌లో నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల కోసం రోడ్డెక్కిన విద్యార్థులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** ధన్వాడ కెజిబివి పాఠశాలలో మరుగుదొడ్ల కోసం విద్యార్థులు రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. ధన్వాడ మండలం కేజీబీవీ టైప్-4 బాలికల వసతి గృహములో విద్యార్థినులకు సరైన సౌకర్యం లేక విసిగిపోయి రోడ్డుపై విద్యార్థినులు బైటాయిం చారు. విద్యార్థులకు పి.డి.ఎస్.యు నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బి.మహేష్ మాట్లాడుతూ ధన్వాడ మండలంలో ఉన్న కేజీబీవీ టైప్-4 బాలికల వసతి గృహములో వారం రోజులుగా విద్యార్థుల కు నీటి సౌకర్యం నిలిచిపోవడంతో వారం రోజు లుగా విద్యార్థులు స్నానాలు కూడా చేయలేని పరి స్థితి ఏర్పడిందని అన్నారు. మూత్ర శాలలు, మరుగుదొడ్లు, డ్యామేజ్ కావడంతో విద్యార్థు లు తీవ్ర ఇబ్బందులకు గురైన పరిస్థితి ఉన్నదనీ అన్నారు. రెండు మూడు రోజులుగా రిపేర్ చేయిస్తున్నమంటూ కాల యాపన చేస్తున్నారే తప్ప సమస్యను పరిష్కరించడం లేదని మండిపడ్డారు. జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ గోవింద రాజులు, జిసిడిఓ నర్మద , పోలీసులు రాస్తరోకో సంఘటన స్థలానికి చేరుకొని ఎట్టి పరిస్థితుల్లో ఈరోజు సాయంకాలానికల్ల మీ సమస్యను పరిష్క రిస్తామని విద్యార్థులకు, విద్యార్థి సంఘ నాయ కులకు హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమిం చారు. పి.డి.ఎస్.యు నాయకులు రమేష్ ,గణేష్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు మెమోరాండం



**మిడ్జిల్ జులై 24 (జనం సాక్షి) :** ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ పెండింగ్ సమస్య లను పరిష్కారం కొరకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మూడు దశల పోరాటంలో భాగంగా గురువారం టిఎస్ యుటిఎఫ్ మిడ్జిల్ మండల శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ రాజుకు మెమోరాండం సమర్పించారు. టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సిములు, మండల అధ్యక్షుడు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షుడు జానకమ్మ, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, రమేష్, విజయ్ కుమార్, రవికుమార్, ప్రభావతి, అశ్విని, శ్రీలత ,హరీనా, అప్సా, రాధ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి దోస్త్ ప్రత్యేక అప్లికేషన్

**మక్తల్, జూలై 24 (జనంసాక్షి)** మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులను చదివేందుకు దోస్త్ ద్వారా ప్రత్యేక విడత అడ్మిషన్స్ ఈనెల 25వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ తెలిపారు. ఇప్పటివరకు దోస్త్ ద్వారా అప్లికేషన్ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకొనని వారు, రిజిస్ట్రేషన్ చేసుకుని సీటు లభించని వారు నేటి నుంచి ఈ నెల 31 వరకు రిజిస్ట్రేషన్ చేసుకుని వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉమామహేశ్వరాలయంలో వైభవంగా ఆషాఢ అమావాస్య వేడుకలు

**మక్తల్, జులై 24 (జనంసాక్షి)** ఆషాఢ అమావాస్య పర్వదినం సందర్భంగా మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్‌లో వెలిసిన శ్రీ ఉమామహేశ్వరాలయంలో అమావాస్య వేడుకలు వైభవంగా జరిగాయి. గురువారం అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు సిద్దరామయ్య స్వామి,మహేష్ స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజామున 4 గంటల నుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామి వారికి అభిషేకాలు చేయించి మొక్కలు చెల్లించుకున్నారు. అభిషేకం విశేష పూజలు అనంతరం స్వామివారికి విశేష అలంకరణ గావించారు. అలంకరణ అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు. తదుపరి మహా మంగళహారతి అనంతరం కొత్తకాపు కృష్ణవేణి రామ్ రెడ్డి దంపతులు అన్నదాన కర్తలుగా వ్యవహరించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.ఆంజనేయులు సూర్య, చిన్న కృష్ణయ్య, పోలేపల్లి అనంత కుమార్, బి. శ్రీనివాసులు,నారాయణ రెడ్డి,జానమొల్ల పాపిరెడ్డి, నవీన్ , పి .నాగరాజు, సివి.నాని ,పెద్ద వెంకటయ్య,వంశీ ,రవి,గుడిగండ్ల నర్సింహారెడ్డి,బి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి



దేవాలయం, శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయం వద్ద గ్రామ దేవత శ్రీ మారెమ్మ దేవాలయం వద్ద కూడా అన్నదాన కార్యక్రమాలు కొనసాగాయి.

అవకాశాలను సద్వినియోగం చేసుకొని

# ఉత్తమ ఫలితాలు సాధించాలి



- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ,జూలై 24 (జనం సాక్షి)**

ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదువుతూ అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై నిబద్ధతతో శ్రద్ధ చూపితే ఏ లక్ష్యమైనా చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మాటలను పాటిస్తూ క్రమశిక్షణతో కష్టపడి చదివితే, ఉన్నత స్థాయికి చేరగలరని అన్నారు. ఒక చిన్న గ్రామం నుంచి చదువుతోనే ఐఏఎస్ స్థాయికి చేరినట్లు పేర్కొంటూ,ఎక్కడ నుంచి వచ్చామన్నది కాదు, కన్న కలలను కృషితో విజయాన్ని సాధించాలన్నారు. గతేడాది రాష్ట్రంలో 32వ స్థానంలో ఉన్న గద్వాల జిల్లా,ఈ సంవత్సరం 26వ స్థానానికి చేరి 10.36% మెరుగుదల సాధించినట్లు తెలిపారు. పదవ తరగతి విద్య భవిష్యత్తుకి పునాది కనుక ఇప్పుడే దృష్టి పెట్టాలని, ఎంతసేపు చదువుతామన్నది కాదు, ఎంత శ్రద్ధగా చదువుతున్నామన్నదే ముఖ్యమనీ స్పష్టం చేశారు.

విద్యార్థుల ఫలితాలు మెరుగుపడేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వారం జిల్లాలో పాఠశాలలను క్షేత్రస్థాయిలో సందర్శించి, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అవసరాలను తెలుసుకొని, విద్యారంగంలో వారు ముందుకు సాగేందుకు నిరంతరం తగిన చర్యలు తీసుకుంటుంటామని తెలిపారు. ఈ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మరుగుదొడ్ల, భవనాల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఏడాది కనీసం 90 శాతంపై మార్కులతో 20 మందిపై విద్యార్థులు ఉత్తీర్ణులు కావాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. మంచి ఫలితాలు సాధించిన వారిని స్వాతంత్ర్య దినోత్సవం,గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఘనంగా కలెక్టరేట్‌లో సత్కరిస్తామని అన్నారు. 1933లో స్థాపితమైన ఈ పాఠశాల,2033 నాటికి వందేళ్ళ పూర్తవుతుందన్నారు. ఇక్కడి నుంచే ఎస్‌బీఐ చైర్మన్ వంటి గొప్ప వ్యక్తులు ఎదిగినట్లు గుర్తుచేస్తూ, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా భవిష్యత్తులో గొప్ప స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు శారీరక ఆరోగ్యం కూడా అవసరమని, విద్యార్థులు ప్రతి రోజు వ్యాయామం చేయాలని సూచించారు. తల్లిదండ్రుల కృషిని వృథా చేయకుండా చదువుపై పూర్తిగా దృష్టి పెట్టాలని,ప్రతి విద్యార్థి రోల్ మోడల్‌గా ఎదగాలని కలెక్టర్ హితబోధ చేశారు. పదవ తరగతి విద్యార్థుల కోసం లాంగ్వేజ్ మెటీరియల్ రూపొందించి అందించిన హెల్పింగ్ హాండ్స్ కలెక్టర్ హర్షం వ్యక్తం చేసి,ట్రస్ట్ చైర్మన్ రత్నసింహారెడ్డిని అభినందించారు. ఈ మెటీరియల్‌ను ఉపయోగించి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ చారిటీ ట్రస్ట్ చైర్మన్ రత్న సింహా రెడ్డి,మండల విద్యాధికారి శ్రీనివాసులు గౌడ్, ప్రధానోపాధ్యాయులు రేణుక దేవి, ట్రస్ట్ సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నన్నూరు మండలంలో కలెక్టర్ హైమావతి ఆకస్మిక తనిఖీ

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**

**నంగునూరు, జూలై 24(జనం సాక్షి)**

సిద్దిపేట జిల్లా కలెక్టర్ గురువారం నంగునూరు మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్, ఓపి, అడ్మిషన్ రిజిస్టర్లు పరిశీలించారు. అనుమతి లేనిదే సిబ్బందికి సెలవు మంజూరు చేయవద్దని ఆదేశించారు. డ్యూటీ డాక్టర్ రిజిస్టర్ లో సంతకం చేసి ఆసుపత్రిలో లేనందున అసహనం వ్యక్తం చేశారు. రిజిస్టర్‌లో డ్యూటీ డాక్టర్ లేని విషయాన్ని నమోదు చేశారు. కలెక్టర్ వచ్చిన సమాచారం తెలిసిన వైద్యాధికారి ఆసుపత్రికి చేరుకున్నారు. దీంతో వైద్యాధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్యూటీ సమయంలో ఆసుపత్రి వదిలి వెళ్ళితే కఠిన చర్యలు తప్పవని వైద్యాధికారిని హెచ్చరించారు. డాక్టర్, నర్సులు,ఇతర సిబ్బంది డిప్యూటేషన్, లేదా అత్యవసర విధులలో వెళితే ఆర్డర్ కాపీని ఆసుపత్రిలో తప్పనిసరిగా ఉంచాలని తెలిపారు. డైట్ చార్జీలు ఏ విధంగా విధంగా ఇస్తున్నారని ఆరా తీశారు. ఆయుష్ గదులకు తాళం వేసినందుకు అసహనం వ్యక్తం చేశారు. ఆయుష్ డాక్టర్ రెగ్యులర్ గా రావాలని రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్ కి ఫోన్ ద్వారా తెలిపారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కాలం చెల్లిన వాహనాలు వెంటనే తీసేయాలని సిబ్బందికి తెలిపారు. తహశీల్దార్, ఎంపీడీవోలు తరుచు ఆసుపత్రిని పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లు 50 మంజూరు కాగా 39 ఇండ్ల నిర్మాణాలు



ప్రారంభం అయ్యాయని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. మిగతా ఇల్లు సైతం తప్పనిసరిగా ప్రారంభం అయ్యేలా పని చెయ్యాలని ఆదేశించారు. ఇందిరమ్మ లబ్ధిదారు జెట్టి చైతన్య ఇంటిని పరిశీలించారు. వేగంగా ఇంటి నిర్మాణం పూర్తి తీసుకోవాలని సూచించారు. నిర్మాణం అయిన వెంటనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అక్కెనపల్లి గ్రామంలో 13 మంది లబ్ధిదారులకు 3 మాత్రమే ప్రారంభం అయ్యాయని, మిగతా వాటిని ప్రారంభించాలని ఆదేశించారు. లబ్ధిదారుడైన కడవేర్గు ఉప్పలయ్య ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. పునాదుల వరకు డబ్బులు అకౌంట్‌లో అయ్యాయని చెప్పారు. మిగతా నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత మోయ తుమ్మెద వాగులో ఇసుక సేకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బుధవారం నుండి కురిసిన వానలకు వాగులోకి నీళ్లు వచ్చాయని తహసీల్దార్ చెప్పారు. స్లిప్‌ల ప్రకారమే ట్రాక్టర్‌ల ద్వారా ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక పంపిణీ చేస్తున్నామని తహసిల్దార్ కలెక్టర్‌కి వివరించారు. తహశీల్దార్ కార్యాలయంలో భూభారతి చట్టంలో వచ్చిన దరఖాస్తుల్లో ఎన్నిపరిష్కరించారు, ఎన్ని పెండింగ్లో ఉన్నాయి అనే విషయాలను ఆరా తీశారు. ఆన్లైన్ చేసిన ప్రతిదరఖాస్తుపరిష్కరించేలా వేగంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను ఆదేశించారు.కలెక్టర్ వెంట తహశీల్దార్ సరిత ఎంపీడీవో లక్ష్మప్ప తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నంగునూరు మండల బిజెపి నాయకులు నంగునూరు ఆసుపత్రిలో వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. వడగళ్ల వానతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందివ్వాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ కు రైతులు వినతి పత్రం అందజేశారు.



# చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 24 (జనం సాక్షి)**

చదువుతోనే మహిళలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం సంగారెడ్డి ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల, సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు, విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తును స్వయం సాధికారత వైపు తీర్చిదిద్దుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తోందని అన్నారు. చదువుతోనే మహిళలకు భవిష్యత్తు, భద్రత అని అన్నారు. వసతి గృహంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరును పరిశీలించిన కలెక్టర్, తరగతుల నిర్వహణ పద్ధతులు, అధ్యాపకుల వివరాలు ఆరా తీశారు. వసతి గృహంలో శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మహిళా కళాశాలలో భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. రాత్రివేళ భద్రతా సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో ఉన్నాయా అని ప్రశ్నించారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల అన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వసతిగృహ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అరుణాబాయి, సంగారెడ్డి తాహసిల్దార్ జయరామ్, వసతి గృహ సంక్షేమ అధికారి కల్పన ,సిబ్బంది పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలెబుల్ స్కూల్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట జిల్లాలోని 2025–26సం.గాను జిల్లాలో ని బెస్ట్ అవైలెబుల్ స్కూల్స్ లలో మిగిలి పోయిన సీట్ల భర్తీ కొరకు అర్హులైన ఎస్సి విద్యార్థుల నుండి దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చేసుకొనుటకు గాను ఈ నెల 25 నుండి 31 వరకు గడువు ఉన్నట్లు గడువులోపు ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. 1వ తరగతిలో బాలురకు9, బాలికలకు 3, 5వ తరగతిలో బాలురకు13 బాలికలకు 7 సీట్లు మిగినట్లు తెలిపారు. ఇంతకు పూర్వం కుటుం బంలో బెస్ట్ అవైలెబుల్ స్కూల్ అడ్మిషన్ పొందిన కుటుంబంలోని వారు ఉంటె అట్టి వారు అనర్హులని తెలిపారు. దరఖాస్తుదారు కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాలవారికి రూ.1.50 లక్షలు పట్టణ ప్రాంతాల వారికి రెండు లక్షలు మించరాదని 1వ, 5వ తరగతిలో చేరగోరు వారి పుట్టిన తేది1.6. 2019 నుండి 31.5.2020లోపు జన్మించిన వారు మాత్రమే అర్హులని, మీసేవ ద్వారాపొందిన భర్త్ సర్టిఫికేట్, కులం ఆదాయం, తదితర ధృవపత్రాలు కలిగిఉండి తప్పనిసరిగా దరఖాస్తుకు జతపర్చాలని ఆయన తెలిపారు.

# లోకపల్లి లక్ష్మమ్మ ఉత్సవాలు ప్రారంభం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) :** లోకపల్లి సంస్థాన రాణీ లక్ష్మీదేవి శ్రావణమాస ఉత్సవాలు గురువారం ప్రారంభం అయ్యాయి. ఉత్సవాలను పురస్కరిం చుకొని ఉదయం 11 గంటలకు నుండి ఆలయ పూజారి శ్రీ సోమశేఖర్ స్వామి ఇంటికి ఎక్సాస్ పూర్ భక్తులు మరి గ్రామ పెద్దలు చిన్నారులు



భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పూజారింటికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి పల్లకిని మోసుకొని నారాయణపేట పురవీధుల గుండా తిరుగుతూ, ఎక్లాస్ పూర్ గ్రామానికి చేరుకుని ఆలయానికి అమ్మవారి పల్లకిని భజన కీర్తనలతో చేర్చారు. ఈ నెల 25న తొలి శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లు, పరిశుభ్రత వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలు శ్రావణమాసం నెల రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. పల్లకిసేవ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వేముల మధుసూదన్ రెడ్డి, లప్ప అశోక్, రాధాకృష్ణ, కన్న జగదీష్, పిల్లి నరసింహులు, కండక్టర్ హనుమంత చంద్రశేఖర్ గౌడ్, అమ్మవారి మహిళా సేవా సమితి సభ్యులు సురేఖ రాంబాబు గ్రామ పెద్దలు, బండ గుండ పెద్ద రాంరెడ్డి, బాలాజీ రావు, పిల్లి వెంకటేష్, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ కార్యకర్తలు పాల్గొని అమ్మవారి పల్లకి సేవను భక్తిశ్రద్ధలతో విజయవంతం చేశారు.

# జడ్చర్ల నియోజకవర్గంలో వంతెనల నిర్మాణానికి రూ. 44.10 కోట్లు

**9 ప్రాంతాల్లో ఏర్పాటు కానున్న కొత్త వంతెనలు**

**ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**జడ్చర్ల, జూలై 24 (జనం సాక్షి):** జడ్చర్ల నియోజకవర్గంలో 9 ప్రాంతాల్లో వంతెనలు కట్టడానికి గత ఏడాదిలో చేసిన ప్రతిపాదనలకు అవసరమైన రూ.44.10 కోట్లను మంజూరు చేసి, వంతెనల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టాలని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కోరామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీతక్క వంతెనల నిర్మాణాలకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారని వెల్లడించారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గురువారం మంత్రి సీతక్కను కలిసి గతంలో ప్రతిపాదించిన వంతెన నిర్మాణాలకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని కోరామని మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది జూన్ నెలలో జడ్చర్ల నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో వంతెనలు నిర్మించాల్సిన అవసరమున్న ప్రాంతాలను గుర్తించి వీటి నిర్మాణానికి నిధులను కేటాయించాల్సిందిగా కోరామని గుర్తు చేశారు. ఈ విషయంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సీతక్క పంచాయితీరాజ్ ఈఎన్సీకి ఆదేశించడంతో దీనికి సంబంధించిన అధికారిక ప్రక్రియ మొదలైయిందని, నియోజకవర్గంలో ప్రతిపాదించిన తొమ్మిది వంతెనల వివరాలను ఆయన వివరించారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రక్రియ గత ఏడాదిలోనే మొదలైయిందన్నారు. అయితే ఈ ప్రాంతాల్లో వంతెనలు లేని కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతుండటం, ముఖ్యంగా వర్షా కాలంలో ప్రమాదాలు కూడా సంభవిస్తుడటంతో ఈ వంతెనలకు నిధుల మంజూరు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి, వాటి నిర్మాణాను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి సీతక్కను కలిసి కోరామని వివరించారు. వంతెనల నిర్మాణాలకు వెంటనే నిధులు మంజూరై, వాటికి సంబంధించిన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు.





# లంబాడి హక్కుల పోరాట సమితిని బలోపేతం చేయండి

**- ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్**

**మిడ్జిల్ జూలై 24 (జనం సాక్షి)**

లంబాడి హక్కుల పోరాట సమితిని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ అన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 31న హైదరాబాదులో నిర్వహించే గిరిజనుల సన్నాహక సభకు గ్రామ, మండల, జిల్లా స్థాయిల నుండి అధిక సంఖ్యలో లంబాడీలు తరలిరావాలని పిలుపునిచ్చారు. సమాజంలో అనేకచోట్ల గిరిజనులు రాజకీయాలలో వివిధ రంగాలలో దాడులకు అణచివేతకు గురవుతున్నారని, ఇలాంటి వాటిని అరికట్టాలంటే పార్టీలకు సంఘాలకు అతీతంగా లంబాడీలు ఐక్యమత్యంతో ఉండాలన్నారు. అలాగే గిరిజనుల కుల గణన చేపట్టి వారి జనాభా సంఖ్యను బట్టి ఆయా ప్రాంతాలలో రాజకీయంగా రిజర్వేషన్లను కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడమే లక్ష్యంగా లంబాడి హక్కుల పోరాట సమితిని అన్ని ప్రాంతాలలో బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద నాయక్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు శివ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ నాయక్, దళిత నాయకుడు బాలయ్య, పార్టీ నాయకుడు మతిన్, జిల్లా నాయకులు విజయ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు సీతారాం నాయక్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి నాయక్, సక్రు నాయక్, బిచ్చ నాయక్, రంజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లంతా గుంతల మయం...ప్రయాణం ఎలా?

**ఝరాసంగం, జూలై 24 (జనం సాక్షి):** ఎక్కడ చూసినా గతుకుల రోడ్లే ప్రయాణికులను ఎవరిని కదిపినా గుంతల రోడ్ల బాధలే ఎవరికి చెప్పినా పట్టింపు లేదాయే సమస్యను ఎప్పుడు పరిష్కరిస్తారోనని వేచి చూడడమే తప్పా చేసేది ఏమిలేదన్నట్టుగా ఉంది ఝరాసంగం నుండి జీర్లపల్లి మీదుగా పెద్దచెల్మడా రోడ్డు పరిస్థితి. ఎప్పుడో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేసిన బీటీ రోడ్డు నేటి వరకు మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో అడుగడుగునా గుంతలు పడి రోడ్డు మొత్తం ఛిద్రమైంది. ఈ దారి గుండా కంకోల్,సంగారెడ్డి వెళ్ళే వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వర ఆలయానికి శ్రావణ మాసంలో హైదరాబాద్,సంగారెడ్డి,సదాశివపేట్లతో పాటు పరిసర గ్రామాల నుండి నిత్యం భక్తులు వస్తుంటారు. ఈ రోడ్డుపై వాహనాలు నడపడమంటే నరకమే అని ప్రయాణికులు వాపోతున్నారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురు స్తున్న వర్షంతో రోడ్డుపై ఉన్న గుంతలు చెరువులను తలపిస్తున్నాయి. గుంతలలో నీరు నిలువడంతో ప్రయాణికులకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి నెలకొన్నది. అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి మరమ్మతులు చేయించాలని ప్రయాణికులు,వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# నేటి బంద్‌ను విజయవంతం చేయాలని జేపీసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**చేర్యాల జూలై 24 (జనంసాక్షి) :** చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నేడు శుక్రవారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే బందును విజయవంతం చేయాలని కోరుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ జేపీసీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం గర్జకుంట క్రాస్ నుంచి ముస్త్యాల గ్రామ శివారు వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బందుకు వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బందు పాటించి బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేపీసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, జేపీసీ ప్రతినిధులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, కర్రెద్ద రఘుపతి రెడ్డి, పోలోజు వెంకటాద్రి, ఎక్కలదేవి సుధాకర్, జంగిలి యాదగిరి, రామగల్ల నరేష్, కత్తుల భాస్కర్ రెడ్డి, కుడిక్యాల బాల్ మోహన్, వలబోజు నరసింహాచారి, కర్రె నర్సిరెడ్డి, పుల్ల ఆంజనేయులు, గడిపే రవి, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీలో ముఖ్యమంత్రిని కలిసిన మాజీ జడ్పిటిసి నర్సింగరావు



**చేర్యాల జూలై 24 (జనంసాక్షి) :** న్యూఢిల్లీలోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో చేర్యాల మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము నర్సింగ రావు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన తట్టుకొని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ కాంగ్రెస్ సీనియర్ నాయకులకు పార్టీ పదవుల్లో నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చేర్యాల కాంగ్రెస్ పార్టీ స్థితిగతులపై వారికి వివరించారని తెలిపారు.

# టీ సేఫ్ యాప్‌తో మహిళలకు భద్రత

**– షీ టీంహెడ్ కానిస్టేబుల్ నజీరొద్దీన్**




**ఝరాసంగం, జూలై 24(జనం సాక్షి):** మహిళలు లైంగిక దాడులను ఎదుర్కోవడానికి టీ సేఫ్ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు యాప్ను డౌన్ లోడ్ చేసుకోవాలని షీ టీం హెడ్ కానిస్టేబుల్ నజీరొద్దీన్ అన్నారు.

గురువారం ఝరాసంగం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మహిళలు,బాలికల భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో మహిళలు,బాలికల పై జరుగుతున్న లైంగిక దాడులు, గృహహింస లాంటి సంఘటనలు చైతన్యంతో ఎదురించాలన్నారు. సైబర్ క్రైం కు సంబంధించి 1930 టోల్ ఫ్రీ నెంబర్కు ఫోన్ చేయాలని చిన్న పిల్లల భద్రతకు సంబంధించి 1098 నెంబర్కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో షీ టీం కానిస్టేబుల్ గౌతమి, పాఠశాల ప్రిన్సిపాల్ టేనావతి, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి దుస్తుల పంపిణీ

**కొమురవెల్లి (జనం సాక్షి)**

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేసినట్టు దాతలు వంగలి నర్సింలు, రమేష్ గుప్తాలు తెలిపారు గురువారం పోసాన్ పల్లి లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని, జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలంటే చదివే ఏకైక మార్గమని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణకు బ్రాడ్ అంబాసిడర్ కేటీఆర్



అనంతరం పార్టీ నాయకులు ఒకరికొకరు కేక్ తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్, దుబ్బన్న, పురుషోత్తం, డేవిడ్, రవి,,బిసన్న,మహేందర్, విజయ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్, జూలై 24 (జనంసాక్షి)**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను మఖ్తల్ నియోజకవర్గంగా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ పడమటి అంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిట్టెం నివాసంలో బిఆర్ఎస్ కుటుంబసభ్యుల మధ్యన కేక్ కట్ చేసి కార్యకర్తలకు కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహా గౌడ్, మక్తల్ బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు జె.చిన్నహన్మంతు, నాయకులు రాజుల ఆశిరెడ్డి, మక్తల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సర్లు యండి అన్వర్ హుసేన్, ఎరుకలి మోగులప్ప, సీనియర్ నాయకులు జుట్ల.శంకర్, యువ నాయకులు జుట్ల.సాగర్, శివారెడ్డి, చందాపూర్ అశోక్ గౌడ్, బండారి ఆనంద్, అంబ్రెష్ తదితరులు పాల్గొన్నారు.

**ఉర్కొండ, జులై 24 (జనం సాక్షి)**

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ధ్యాపవీరారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఊర్కొండపేట పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో అర్చన, పూజా కార్యక్రమం నిర్వహించి, అనంతరం దేవాలయ ఆవరణలో మొక్కలు నాటి, ఊర్కొండ మండల కేంద్రం స్టేజి దగ్గర కేక్ కట్ చేసి, పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా ,మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**మాగనూర్(జనం సాక్షి):**

మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పోస్ట్ అశోక్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు పల్లె మారెప్ప, సీనియర్ నాయకు లు పూల రాము ,డిజిల్ సాబన్న ,కటికేమహమ్మద్ ,వాకిటి రాజు, గజపతి, నవీన్, రవి,మహేష్ తదితర బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**చంద్రాయన్ పల్లిలో కెటిఆర్ జన్మదిన వేడుకలు**

**చారకొండ, జులై 23 (జనంసాక్షి)**

మండలంలోని చంద్రయాన్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల



తారక రామారావు జన్మదిన వేడుకలను అప్పల శేఖర్, బిఆర్ఎస్ గ్రామ కమీటి ఆద్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈసీనియర్ నాయకులు కావలి సత్తయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కోళ్ల శ్రీనయ్య.ఎర్ర చిన్న గెల్వయ్య,జమ్ముల మాణిక్యం గడ్డమీది రామస్వామి ,చిలికేశ్వరం శ్రీనయ్య, గడ్డమీది బాల్ లక్ష్మయ్య, జమ్ముల రాగయ్య, కొమ్మగొని బాలస్వామి, మాడుగుల రవి కుమార్, మాడుగుల మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

**రాయికోడులో..** మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ ఆధ్వర్యంలో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కే శంకర్ వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్,నాయకులు తుకారం,తొపాల రాములు,ఆబేద్ అలీ, విష్ణువర్ధన్ రెడ్డి,కిష్టారెడ్డి, బసవరాజ్ పాటిల్, హనుమంతరావు,రాజు, తదితరులు పాల్గొన్నారు.

**మిడ్జిల్ మండల కేంద్రంలో..** కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ జెడ్పి టిసి శశిరేఖ బాలు, శ్రీనివాస్ గౌడ్, జంగారెడ్డి నారాయణ రెడ్డి గంజి శేఖర్, గంజి కృష్ణ, శ్రీనివాసులు, జైపాల్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ బంగారు, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు భీమ్ రాజ్, నవీన్ చారి, సుకుమార్ ,లక్ష్మణ్, నరసింహ, తిరుపతి నాయక్, రాఘవేందర్, ప్రేమ్ కుమార్, సురేష్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

**పూలే అంబేడ్కర్ చౌరస్తాలో..**

**బిజినేపల్లి జులై 24 జనం సాక్షి :** కేటీఆర్ జన్మదిన వేడుకలను పూలే అంబేడ్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి, ప్రశాంత నిలయంలోని వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో మున్సిపల్, ఐటీ మం త్రిగా ఎన్నో సంస్కరణలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించారని కొనియాడారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులేందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, చీర్లం బాలస్వామి, శేఖర్ రావు, వంశీ నాయక్, తిరుపతి రెడ్డి, తమ్మడి వెంకటయ్య, కంపిండ్ల పర్వతాలు, శ్రీనివాస లు, కృష్ణయ్య, గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి,









శ్రీశైలం రెడ్డి, గఫూర్, శివ, బాబు నాయక్, సాయిబాబు తదితరులు ఉన్నారు.

**అమరచింత జనం సాక్షి :** పట్టణ కేంద్రంలో మెయిన్ రోడ్ బి.ఆర్.ఎస్ పార్టీ జెండా కట్ట దగ్గర కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. బిఆర్ఎస్ నాయకులు రాజేంద్ర సింగ్, పట్టణ అధ్యక్షులు నరసింహులు గౌడ్, మండల అధ్యక్షులు రమేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్సే రాజు, నాగభూషణం గౌడ్, బాలరాజు, జయసింహారెడ్డి, కౌన్సిలర్ రాజ్ కుమార్, శివ,అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

**రేగోడ్‌లో..** బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాలతో కేటీఆర్ జన్మదిన కేక్ కట్ చేసి,ఒకరినొకరు తినిపించుకొని వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. రేగోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్, మాజీ అధ్యక్షుడు వినోద్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ మొయిజుద్దీన్, రేగోడ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రాయచోటి సుభాష్, మాజీ సర్పంచ్ లు



ఉర్కొండలో



రేగోడ్‌లో..



బి.నర్సింలు,రవి, కృష్ణ యాదవ్ నాయకులు గుర్నాథ్ రెడ్డి, వీరారెడ్డి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ**

**సంగారెడ్డి టౌన్ జూలై 24 (జనం సాక్షి)** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్. ఆధ్వర్యంలో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకొని రాష్ట్రానికి మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం మాజీ సి డి సి చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, డా.శ్రీహరి, చింత గోపాల్, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పాండురంగం, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విఠల్, ఆంజనేయులు, వీరేశం, గోవర్ధన్ రెడ్డి, రషీద్, మజీద్, శ్రవణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు , పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రాయికోడులో..



# సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

**- ఉదండాపూర్ భూ నిర్వాసితులకు రూ.175 కోట్లు మంజూరు**

**- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



**జడ్చర్ల, జులై 24 (జనం సాక్షి):** పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో ఉదండాపూర్ భూ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో భాగంగా గురువారం రాష్ట్ర ప్రభుత్వం రూ.175 కోట్లు మంజూరు చేసినట్లు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు. ఉదండాపూర్ భూ నిర్వాసితులకు మేలు చేయాలనే సంకల్పంతో నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉదండాపూర్ భూ నిర్వాసితులకు సంబంధించి ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని, ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో అర్హులైన వారికి ఈ నిధులను అందజేయడం జరుగుతుందని అన్నారు.

# కానిస్టేబుల్ రఘునాథ్ గౌడ్‌ను అరెస్టు చేసి ఎస్సీ,ఎస్టీ కేసు వెంటనే నమోదు చేయాలి

**-ప్రజా సంఘాలు, కుల సంఘాల డిమాండ్**



**గద్వాల నడిగడ్డ,జులై 24 (జనం సాక్షి)** కానిస్టేబుల్ రఘునాథ్ గౌడ్‌ను అరెస్టు చేసి,ఎస్సీ,ఎస్టీ కేసు వెంటనే నమోదు చేయాలనీ గురువారం సాయంత్రం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందర ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఖమ్మం జిల్లా పాలవంచ పట్టణమునకు చెందిన ప్రియాంకను మాయ మాటలతో లోపర్చుకొని పెళ్లి చేసుకుంటానని చెప్పి ఉద్యోగం వచ్చిన తర్వాత కులం తక్కువ ఎస్సీ మాదిగ అని చెప్పి మోసం చేసిన కానిస్టేబుల్ రఘునాథ్ గౌడ్ ను ఎస్సీ,ఎస్టీ కేసు నమోదుచేసి వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్న మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత

**- పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన**

**జడ్చర్ల, జూలై 24 (జనం సాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు శ్రీ సత్యనారాయణ స్వామి కాలనీలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీలో సిసి రో రోడ్లు, డ్రైనేజీ లు సరిగా లేక పోవడంతో చైర్ పర్సన్‌కు తమ సమస్యలను తెలిపారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్, కుమ్మరి రాజు, చైతన్య చౌహాన్, కాలనీ అధ్యక్షులు ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఇల్లెందుల శ్రీకాంత్, రమేష్ గౌడ్, నాగరాజు గౌడ్, రాజేష్, నర్సింహా గౌడ్, నర్సింహ, కాంగ్రెస్ నాయకులు అశోక్ యాదవ్, రఘు, అనంత కిషన్, విజయ భాస్కరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు సిగ్నల్ గడ్డ కల్వకుర్తి రోడ్డు, ఇందిరమ్మ చౌరస్తాలో పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటు కొరకు కౌన్సిలర్లు, ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత స్థల పరిశీలన చేశారు. తదితరులు పాల్గొన్నారు.



# అగర్వాల్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు కార్మికుడి మృతి

**మృతి చెందిన కార్మికుడికి 55 లక్షల రూపాయల నష్టపరిహారం**

**యాజమాన్యంతో చర్చించి మెరుగైన నష్టపరిహారం..**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్చెరు జులై 24(జనంసాక్షి)** పటాన్చెరు పారిశ్రామిక వాడలోని అగర్వాల్ పరిశ్రమలో గురువారంనాడు ప్రమాదవశాత్తు కాంట్రాక్టు కార్మికుడు మృతి చెందారు. మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి యాజమాన్యంతో చర్చించి 55 లక్షల రూపాయల నష్టపరిహారం ఇప్పించడంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సఫలీకృతులయ్యారు. బీహార్ రాష్ట్రానికి చెందిన సురేష్ సింగ్ యాదవ్ (34) పటాన్చెరు డివిజన్ పరిధిలోని అగర్వాల్ రబ్బర్స్ పరిశ్రమలో గత 12 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం పరిశ్రమలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ యాజమాన్యాన్ని సంప్రదించగా.. నామమాత్రపు నష్టపరిహారం చెల్లిస్తామని సమాధానం ఇచ్చారు. ఈ విషయాన్ని స్థానిక కార్మిక నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కంపెనీ ఎండి అమిత్ అగర్వాల్ తో చర్చించారు. మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 55 లక్షల రూపాయలతో పాటు అంత్యక్రియల ఖర్చు నిమిత్తం లక్ష రూపాయలు అందించేలా యాజమాన్యాన్ని ఒప్పించారు. అనంతరం బంధువుల సమక్షంలో పరిశ్రమ ప్రతినిధులతో అంగీకార పత్రాన్ని అందించారు. రెండు రోజుల్లో నష్టపరిహారానికి సంబంధించిన పూర్తి డబ్బులు అందిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. సేఫ్టీ నిబంధనలు పాటించకుండా పరిశ్రమల యాజ మాన్యాలు కార్మికుల జీవితాలను ప్రమాదాల్లోకి నెట్టి వేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమలలో పనిచేస్తున్న క్యాజువల్, కాంట్రాక్ట్ కార్మికులకు పని ప్రదేశాల వద్ద పూర్తి స్థాయి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు.

# మారు మోగిన శివనామ స్మరణ

**- శ్రావణ మాస పర్వదినంతో దర్శించుకున్న భక్తజనం**



**న్యాల్ కల్, జూలై 24, (జనం సాక్షి) :** అత్యంత పవిత్రమైన శ్రావణమాసం ప్రారంభం పర్వదినంతో మండలంలోని ఆధ్యాత్మిక క్షేత్రాలు, ఆశ్రమాలు, ఆలయాలు, భక్తుల శివనామ స్మరణతో మారు మోగాయి. గురువారం శ్రావణమాసం ప్రారంభం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆలయాలను దర్శించుకున్నారు. మండలంలోని మరియం పూర్ శ్రీ వీరభద్వేశ్వరాలయం, న్యాల్ కల్ లోని శ్రీ రామలింగేశ్వర ఆలయం, రేజింతల్ గ్రామ శివారులోని శ్రీ సిద్ధి వినాయక క్షేత్రం, ముంగి గ్రామ శివారులోని ఆదిలక్ష్మి ఆశ్రమం, మల్గి గ్రామ శివారులోని శ్రీ నవనాథ సిద్ధిలింగేశ్వర ఆలయాలను దర్శించుకున్నారు. మరియం పూర్ గ్రామ శివారులోని శ్రీ వీరబద్వేశ్వరుడికి తొలిరోజు భక్తులు లక్ష బిల్వార్చనతో పూజలు చేశారు. గురువారం ప్రారంభమైన తొలి రోజు నుండి శ్రావణమాసం ముగింపు రోజు వరకు లక్ష బిల్వార్చన చేపట్టనున్నారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ వీరభద్రేశ్వరుని దర్శించుకున్నారు. బేమల్ఖేడ్ మహారాజ్ డాక్టర్ రాజశేఖర్ స్వామిని శివయ్య స్వామి, బసవరాజ్ పాటిల్, కాశీనాథ్, తదితరులు ఘనంగా సన్మానించి సత్కరించారు.

# ఆరవ రోజు కొనసాగుతున్నసప్తాహ భజనలు

**మల్దకల్ జూలై 24 (జనంసాక్షి)**



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో అఖండ జ్యోతి సప్తహ భజన కార్యక్రమం ఆరువరోజు గురువారం కొనసాగుతున్నది. వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రతి సంవత్సరం ఆషాడంలో చివరన ప్రారంభమై శ్రావణమాసంలో ఈ సప్తహ భజన కార్యక్రమం జరుగుతుంది.శ్రీ గిరీశాచల యోగీశ్వర భజన కళాకారుల సమితి అధ్యక్షుడు ప్రసాద్ చారి,ప్రముఖ హార్మోనిస్టు పచ్చర్ల రాఘవేంద్ర చారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.మల్దకల్, పెద్దొడ్డి,నాగర్ దొడ్డి, బుడిదిపాడు,కొంకల, పాల్వాయి,సాతర్ల,ఐజ, గ్రామాలభజన భక్తాదులు భక్తి పాటలు భజన కొనసాగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్యచంద్రారెడ్డి, అరవింద రావు,చంద్రశేఖర రావు,అర్చకులు, వాల్మీకి పూజారులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చేర్యాల బాలికల హైస్కూల్‌లో మహిళల చట్టాలపై అవగాహన

**- చేర్యాల ఎస్ఐ నవీన్, హుస్నాబాద్ షీటీమ్ బృందం**

**చేర్యాల జులై 24 (జనంసాక్షి) :** చేర్యాల జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ విద్యార్థినిలకు మహిళల చట్టాలపై గురువారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఎస్ఐ నవీన్ మాట్లాడారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు, తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్ లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలని, లేకపోతే డయల్ 100 స్థానిక పోలీసులకు లేదంటే సిద్దిపేట షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ సంధ్యారాణి, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో పట్టణంలో కంట్రోల్ రూమ్ హెల్ప్ నంబరు ఏర్పాటు

**చేర్యాల జులై 24 (జనంసాక్షి) :** గత మూడు రోజుల నుండి వర్షాలు కురుస్తున్నందున చేర్యాల పట్టణ ప్రజలకు పారిశుద్ధ్య, మంచి నీటి, విద్యుత్ దీపాల సమస్యలు, ఇండ్లు కూలిపోయే దశలో ఉన్న పురపాలక సంఘ కార్యాలయములో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెం. 9491018884 ని సంప్రదించలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా చూస్తామని, ప్రజలు ఎవరు భయాందోళనకు గురికాకుండా సురక్షితమైన ప్రాంతాలలో ఉండాలని సూచించారు.

# కలెక్టర్ బాదావత్ సంతోష్ మాతృమూర్తి అంత్యక్రియలు పూర్తి



**– అంత్యక్రియల్లో పాల్గొన్న రాష్ట్ర ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జులై 24 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాతృమూర్తి శాంతమ్మ అంత్యక్రియలు వారి సంప్రదాయ పద్ధతిలో గురువారం సాయంత్రం స్వగ్రామమైన జనగామ జిల్లా సూరారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతమ్మ పార్థివదేహాన్ని కలెక్టర్ సంతోష్ సొంత నివాసం నుంచి అంతిమయాత్రగా నిర్వహించి వారి వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలను నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్య, నాగర్ కర్నూల్ జిల్లా అధికారులు స్వరాజ్యలక్ష్మి, రమేష్ కుమార్, రామ్ లాల్, రాజేశ్వరి, మురళి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆర్డీవోలు, తహశీల్దార్లు, పలువురు పలువురు అధికారులు, జిల్లా కలెక్టర్ వ్యక్తిగత సిబ్బంది, సీసీలు ఖాజామైనుద్దీన్, గౌతమ్, కుటుంబ సభ్యులు తరలివచ్చి బాదావత్ శాంతమ్మకు నివాళులర్పించారు. సంప్రదాయ ప్రకారం శాంతమ్మకు ఆమె చిన్న కుమారుడైన బాదావత్ గోవర్ధన్ చేతుల మీదుగా అంత్యక్రియలు పూర్తి చేశారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మెదక్ జిల్లా బ్యూరో, జూలై 24 (జనం సాక్షి):** మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్లు నాయకులతో కలసి కేక్ కట్ చేసి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సంబరాలు చేసుకున్నారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ గారు జన్మదిన వేడుకలు పార్టీ నాయకుల కార్యకర్తలు మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్లు ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి ,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు జయరాజ్,ఆర్ కె శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**మునిపల్లి మండలంలోని బుదేరా చౌరస్తాలో..** కేక్ కట్ చేసి కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. మునిపల్లి మండల బి యువత అధ్యక్షుడు ఎం. ఆనంద్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు బండారి పాండు , పిల్లోడి నాగేష్, హైద్ లాపూర్ విట్టల్, మాజీ ఎంపీటీసీ సంతోష్ గౌడ్, నాయకులు శివకుమార్, పేట శివకుమార్, అశోక్ పాల్గొన్నారు.

**చేర్యాల పట్టణంలో** కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్త్యాల నాగేశ్వర రావు, అనంతుల మల్లేశం, మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, జిల్లా నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోలో లీడర్ మంగోల్ చంటి, ఏఎంసి మాజీ చైర్మన్, వైస్ చైర్మన్, సుంకరి మల్లేశం గౌడ్, నాయకులు పాల్గొన్నారు.





# జాతీయస్థాయి విద్యాశిక్షణ కార్యక్రమానికి ఎంపికైన ఎండల ఉపాధ్యాయుడు గాజుల వెంకటేష్

**ఉప్పునుంతల :** నూతన విద్యా విధానం 2020 కార్యక్రమంలో భాగంగా బోధన అభ్యసన ప్రక్రియలను ఆసక్తిగా మార్చుటకు "విద్యలో పప్పెట్రి పాత్ర" అనే అంశము పైన ఆగష్టు 27 నుంచి సెప్టెంబర్ 10 వరకు 15 రోజుల పాటు రాజస్థాన్ రాష్ట్రంలో సి.సి.ఆర్.టి సెంటర్, ఉదయపూర్ లో జరుగుతున్న జాతీయ స్థాయి విద్యా శిక్షణా కార్యక్రమానికి మన రాష్ట్రం నుంచి 10 మంది ఉపాధ్యాయులు ఎంపికైతే అందులో నాగర్ కర్నూల్ జిల్లా నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు బాలుర ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతలలో పనిచేస్తున్న గాజుల వెంకటేష్, ప్రాథమిక పాఠశాల జీడిపల్లి తండాలో పనిచేస్తున్న రఘురాం లు ఉత్తమ బోధనా పద్ధతుల ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం జరిగింది. వీరు గత నెలలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం, హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి విద్యాశాఖ అధికారుల సమక్షంలో తమ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడానికి, విద్యార్థుల సంఖ్యను పెంచడానికి, పాఠశాలకు వనరులను సమకూర్చుకోవడానికి చేపడుతున్న వినూత్న బోధనా పద్ధతులను, కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. వీరి ఉత్తమ ప్రదర్శనకు గాను జాతీయ విద్యా శిక్షణ కార్యక్రమానికి ఎంపిక కావడం జరిగింది. పాఠశాలలో కృత్యాధార పద్దతిలో బోధనోపకరణాలతో, ఐ.సి.టి టూల్స్ ఉపయోగించి ఇంగ్లీషు మీడియంలో నాణ్యమైన విద్యను అందరం ఉపాధ్యాయుల అంకితభావంతో అందిస్తున్నామని, తన ఇద్దరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించడం, స్పోకెన్ ఇంగ్లీష్, గురుకుల పాఠశాలల ప్రవేశాల కోసం ప్రత్యేక తరగతులు, ఆన్లైన్ తరగతులు నిర్వహించడం జరుగుతుంది అని, పాఠశాల నుంచి ఇప్పటి వరకు 49 గురుకుల సీట్లు సాధించారు అని, గురుకుల ఆన్లైన్ తరగతులు విని రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వందల మంది విద్యార్థులు గురుకుల సీట్లు సాధించారు అని, ఈ విషయాలను సోషల్ మీడియా ద్వారా, పాంప్లెట్ లతో, వార్తా పత్రికల ద్వారా విస్తృత ప్రచారం చేయడం జరుగుతుంది అని, దీని ద్వారా విద్యార్థుల సంఖ్య 20 నుంచి 94 కి పెంచడం జరిగిందని, ఇవి తెలుసుకొని దాతలు పాఠశాలకు ప్రొజెక్టర్, కలర్ ప్రింటర్, కంప్యూటర్ లు, స్టడీ మెటీరియల్స్, స్కూల్ బ్యాగ్ లు, బూట్లు మొదలైనవి విద్యార్థులకు ఉచిత పంపిణీ చేస్తూ పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతున్నారని గాజుల వెంకటేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా వీరికి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు చందన, సంగీత లు, ఇతర ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యా అభిమానులు వారికి అభినందనలు తెలియజేశారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**– బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు**



**చారకొండ, జూలై 23(జనంసాక్షి)**

చారగొండ మండల కేంద్రంలో సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల మండల అధ్యక్షులు చెలమోని కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానిక ఎన్నికలు మన పార్టీకి అత్యంత కీలకం అని మన ప్రాంత ప్రజల ఆశలు ఆశయాలు మన పార్టీ పైనే ఉన్నాయి. ప్రతి ఇంటికి వెళ్లి మన పార్టీ చేసిన అభివృద్ధి పనులను మనం రాబోయే రోజుల్లో చేసే అభివృద్ధి కార్యక్రమాలను మనం చెప్పి మన అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకోవాలని ప్రజలకు మనము ఎప్పుడూ అందుబాటులో ఉంటే ప్రజలంతా మన వైపు చూస్తారని ఈ ప్రాంత ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటిని పరిష్కరించడానికి మనం కృషి చేస్తు వారిలో ఒకరిగా కలిసిపోవాలని మనమందరం అహర్నిశలు కష్టపడి ఎన్నికల్లో మనం సత్తాచాటాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి మాజీ మండల అధ్యక్షులు గజ్జ వెంకటయ్య గౌడ్, జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు రవి నాయక్ ,వేణుశర్మ, హరిబాబు,దోమకొండ కొండల్, బాధగోని వెంకటయ్య, శ్రీకాంత్, రామకృష్ణ గౌడ్ , శ్రీను, ఫుల్ సింగ్, మహేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా వర్షాలు కురుస్తున్న వేలలో బయటికి వెళ్ళకండి

**- విద్యుత్ వైర్లకింద పాడుబడ్డ ఇంటిలో ఉండకూడదు**

**- గాలి వానకు చెట్లు విరిగి వాహనాలపై పడొచ్చు వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి**



**మహమ్మదాబాద్,గండీడ్/జులై 24 (జనంసాక్షి) :** రెండు మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నందువలన ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి పాతబడిన ఇంటి నిర్మాణంలో వర్షానికి కూలి పడే అవకాశం ఉండొచ్చుకాబట్టి పాత ఇంటిలో ఎవరు ఉండకూడదు మీకు తెలిసిన వారి ఇంటిలో ఉండాలీ విద్యుత్ తీగలు కింద విరగబడిన విద్యుత్ స్తంభాలు చెయ్యి పడిన విద్యుత్ వైర్ల దగ్గర పోకుండా విద్యుత్ శాఖవారికి గ్రామ అధికారులకు తెలియజేయలన్నారు.చెరువులు కుంటలు వాగులు దగారికి చేపలకోసం ఎవరు వెళ్లకూడదు. ఇంట్లో వేడి నీళ్లు పెట్టుకోవడానికి కరెంటు హీటర్లను వాడుతారు ఎట్టి పరిస్థితుల్లో అలాంటివి వాడకూడదు.గ్రామాలలో డ్రైనేజీలు మోరీలు ఉంటాయి కాబట్టి చిన్నపిల్లలు వాటిదగ్గర వెళ్లనివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.వాహనాలతో రోడ్లపై వెళ్తున్నప్పుడు గాలి వానకు చెట్లు ఇరగబడి మీదపడే అవకాశం ఉంటుంది దారులను జాగ్రత్తగా వెళ్లాలి ఎక్కడైనా ఏదైనా అనుమానంగా కనిపిస్తే పోలీస్ శాఖ వారికి తెలియజేయాలని, మహమ్మదాబాద్ ఎస్ఐ. శేఖర్ రెడ్డి,తెలియజేశారు.



# భూ భారతి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**

**గద్వాల నడిగడ్డ,జూలై 24 (జనం సాక్షి)**

భూభారతి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీనారాయణ ఆదేశించారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి తహసిల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. రోజువారి లక్ష్యాన్ని నిర్దేశించుకుని నిర్ణీత గడువులోగా అన్ని దరఖాస్తులను మాడ్యూల్స్ ప్రకారం పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని అన్నారు. భూభారతి అమలులో పూర్తి చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల జారీ కోసం స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించుకుని అర్హులైన వారికి గుర్తించి ఆమోదించాలన్నారు. ఇట్టి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 25న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పెన్షన్ అదాలత్ వర్క్ షాప్

**- అలసత్వం వహిస్తే తీవ్రంగా పరిగణిస్తాం**

**- మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జులై 24(జనంసాక్షి):**



పెన్షన్లు, జీపీఎఫ్, అకౌంట్ సంబంధిత సమస్యలపై ఈ నెల 25 న మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పెన్షన్ అదాలత్,వర్క్ షాప్ ర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్, జిల్లా స్థాయి పెన్షన్ కమిటీల ద్వారా పెండింగ్ పెన్షన్ కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి వీలుగా, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పెన్షన్ అదాలత్,వర్క్ షాప్ నిర్వహించాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని తెలియజేశారు. అధికారుల స్పందన లేకపోవడం లేదా నిష్క్రియాత్మకత కారణంగా ఏర్పడిన దీర్ఘకాలిక పెన్షన్ కేసుల పరిష్కారంపై ఈ వర్క్ షాప్ /సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెన్షనర్ల ఫిర్యాదులను పరిష్కరించడం, ప్రతిపాదనలను వెంటనే సమర్పించడంలో శాఖాపరమైన అధికారులకు మార్గనిర్దేశం చేయడం, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయడం, పెన్షన్ సంబంధిత వ్యాజ్యాలను తగ్గించడం దీని లక్ష్యమని చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్‌లోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో ఖాతాలు, పెన్షన్లు, జిపిఎఫ్ సంబంధిత సమస్యలు మరియు పెన్షన్/జిపిఎఫ్ అదాలత్ పై వర్క్‌షాప్ 25 (శుక్రవారం) ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగనుందని తెలిపారు. ఈ వర్క్‌షాప్ మహబూబ్ నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలను కవర్ చేస్తుందని అన్నారు. వర్క్‌షాప్ సందర్భంగా, అర్హత కలిగిన పెన్షనర్లు/చందాదారులకు పెన్షన్ చెల్లింపు ఆర్డర్లు (పిపిఓలు) మరియు జిపిఎఫ్ అధికారాలు కూడా పంపిణీ చేయబడతాయన్నారు. పైన పేర్కొన్న అన్ని దృష్ట్యా, జిల్లాలోని విభాగాధిపతులు (జతపరచబడిన జాబితా ప్రకారం) తమ శాఖ నుండి పెన్షన్ విషయాలను నిర్వహించే కనీసం ఒక అధికారి వర్క్‌షాప్‌కు తప్పకుండా హాజరు కావాలని మరియు జిల్లా ట్రెజరీ/సబ్-ట్రెజరీ అధికారులు పైన పేర్కొన్న వర్క్‌షాప్ మరియు అదాలత్‌కు సంబంధిత రికార్డులు మరియు సమాచారంతో హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ప్రజలను, పెన్షనర్లను మరియు పెన్షనర్ల సంఘాలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పైన పేర్కొన్న విషయంలో ఏదైనా అలసత్వం ఉంటే దానిని తీవ్రంగా పరిగణిస్తామని జిల్లాలోని అన్ని జిల్లా అధికారులకు ఆమె సూచించారు.

# టియుడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా డి. మాధవరావు, బి. రాజు



**వనపర్తి బ్యూరో జూలై 24 జనంసాక్షి**

టియుడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా డి. మాధవ రావు, బి. రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డీఎస్ కన్వెన్షన్ లో జరిగిన టియుడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా తృతీయ మహా సభలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమ ఎన్నికకు సహకరించిన అన్ని మండలాల జర్నలిస్ట్ మిత్రులకు నూతన అధ్యక్ష, కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు. అదే విదంగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విరాహత్ అలీ, రాం నారాయణ, రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ ల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

### ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ సంతోష్**



**గద్వాల నడిగడ్డ,జూలై 24 (జనం సాక్షి)**

ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. గురు వారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రభుత్వ ఆసుపత్రులు, పీ.హెచ్.సీల పనితీరుపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,ప్రభుత్వ ఆసుపత్రులలో ఓపి శాతం ఎక్కువగా ఉండేలా వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బం ది సమయపాలన పాటించేందుకు బయో మెట్రిక్ తప్పక అమలు చేయాలని,ఆసుప్రతిలో డెలివరీల సంఖ్యను పెంచేందుకు అన్ని స్థాయిల్లో చర్యలు తీసుకుని,సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. హై రిస్క్ కేసుల హిస్టరీని పరిశీలించుకుని తగిన వైద్య సేవలను అందించాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రిజిస్టర్లు పూర్తి స్థాయిలో ఉండాలని సూచించారు. రోగ నిర్ధారణలో లోపాలు లేకుండా ఉండేందుకు ల్యాబ్ టెస్టులు ఖచ్చితంగా,ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించాలని అన్నారు. క్లిష్టమైన కేసులను వెంటనే జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వ్యాధుల పట్ల ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ,క్షయ వ్యాధి నిర్మూలనకు జిల్లా స్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు,మల్టీ పర్పస్ హెల్త్ సూపర్వైజర్లు తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్లు చేయాలని సూచించారు. స్వయంగా ఆకస్మికంగా పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సందర్శిస్తానని తెలిపారు. వైద్యారోగ్య శాఖ ద్వారా పెద ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకాన్ని పెంపొంది ంచాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప, మెడికల్ ఆఫీసర్స్, ప్రోగ్రామ్ ఆఫీసర్స్, హెల్త్ సూపర్వైజర్స్,తదితరులు పాల్గొన్నారు.

# కోడి గుడ్లను సరఫరా చేయుటకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోండి

**- జిల్లా అదనపు కలెక్టర్ నరసింహ రావు**


**గద్వాల నడిగడ్డ,జూలై 24 (జనం సాక్షి)**



జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు,రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలకు ఆగ్మార్క్ నియమాల ప్రకారం కోడిగుడ్లు సరఫరా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు తెలిపారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు కోడి గుడ్ల కొనుగోలుకు జిల్లా స్థాయి టెండర్ ప్రీ-బిడ్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీలు,రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్స్ వంటి సంస్థలకు మధ్యాహ్న భోజన పథకం మినహా ఒక సంవత్సరం పాటు గుడ్ల సరఫరా కోసం టెండర్ ప్రక్రియ నిర్వహించబడుతుందని తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో అవసరమయ్యే 1 కోట్ల 34లక్షల 16వేల 862 గుడ్లను సరఫరా చేసేందుకు ఆన్లైన్ ద్వారా టెండర్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 22 నుండి 30 తేదీ సాయంత్రం 5 గంటల వరకు బిడ్ డాక్యుమెంట్లను డౌన్లోడ్ చేసుకుని అంతర్జాలంలో బిడ్లను సమర్పించాలన్నారు. సమర్పించిన బిడ్ల హార్డ్ కాపీలను జూలై 30 తేదీ సాయంత్రం 5 గంటలలోగా ఐడీఓసీ, హాల్ ఎఫ్-8ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. జూలై 31 మధ్యాహ్నం 3:000 గంటలకు టెక్నికల్ బిడ్లను తెరవడం జరుగుతుందని, ఆగస్టు 1 ఉదయం 11:00 గంటలకు ధరల బిడ్ తెరవడం జరుగుతుందని తెలిపారు. పౌల్ట్రీ రంగంలో అనుభవం ఉన్న తెలంగాణ రైతులకే ఈ టెండర్‌కు అర్హులని, ఆగ్మార్క్,ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ, ఐ.ఎస్.ఓ 22000: 2018 సర్టిఫికెట్లు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. గడిచిన 3 సంవత్సరాలలో కనీసం ఒక్క ఏడాది రూ 15 కోట్ల గుడ్ల సరఫరా అనుభవం ఉండాలని, ప్రతి సంవత్సరం రూ 4 కోట్ల టర్నోవర్, 40% ఉత్పత్తి స్వంతంగా ఉండాలన్నారు. గరిష్టంగా 8 జిల్లాలకు దరఖాస్తు చేయవచ్చని, టెండర్ ప్రక్రియ పారదర్శకంగా ఉంటుందని దరఖాస్తులు http://tender.telangana.gov.in ద్వారా డిజిటల్ సంతకంతో సమర్పించాలన్నారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, డీడబ్ల్యూఓ సునంద విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాదేపల్లి పెద్దగుట్టకు

# శ్రావణ శోభ..



- నేటి నుంచి శ్రావణ మాస ఉత్సవాలు..
- శ్రీ రంగనాయకస్వామి ఆలయం ముస్తాబు..
- పెద్దగుట్టపై నెలరోజుల పాటు ఉత్సవాలు..
- మెట్లదారితోపాటు, వాహనాలు వెళ్లేందుకు రోడ్డు మార్గం..



**జడ్చర్ల, జూలై 24 (జనం సాక్షి):** శ్రావణ మాసం అనగానే జడ్చర్ల నియోజకవర్గ ప్రజలకు బాదేపల్లి పెద్ద గుట్టపై నిర్వహించే శ్రావణ మాస ఉత్సవాలు గుర్తుకు వస్తాయి. ఇందుకోసం బాదేపల్లి పెద్దగుట్టపై ఉన్న శ్రీ రంగనాయక స్వామి దేవాలయం ముస్తాబైంది. ఈ నెల 25 వ తేదీ నుంచి వచ్చే నెల 22వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. దేవాలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణంలో 44వ జాతీయ రహదారికి అరకిలో మీటరు దూరంలో ఉన్న పెద్ద గుట్టపై శ్రీ రంగనాయక స్వామి శేషతల్పంపైన అనంతశయన రూపంలో స్వయంభగా వెలిసిన రాతి విగ్రహం ఉంది. దేవాలయానికి పైకప్పు లేకుండా ఇలాంటి రూపంలో ఉన్న శ్రీ రంగనాయక స్వామి దేవాలయం నియోజకవర్గంలో మరి ఎక్కడ లేక పోవడం మరో ప్రత్యేకత. గతంలో పలుమార్లు పైకప్పు వేసేందుకు ప్రయత్నించినా అది సాధ్యం కాలేదట. విగ్రహం వద్ద ప్రాకారం మాత్రమే నిర్మించారు. పెద్దగుట్టపై విశాలమైన ప్రాంగణం ఉంది. దీంతోపాటు పెద్ద పెద్ద గుండ్ల మధ్యలో కూడ మైదానాలు ఉన్నాయి. శ్రావణ మాసంలో నిత్యం వందలా దిమంది భక్తులు స్వామిని దర్శించుకుని సాయంత్రం వరకు ఇక్కడే విడిది చేస్తుంటారు. ఉత్సవాలకు జడ్చర్లతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు.



**గుట్టపై కోనేరు విశిష్టత:** పెద్దగుట్టపై దేవాలయం ఎదుట ఉన్న కోనేరుకు ఎంతో విశిష్టత ఉంది. ఈ కోనేరు వేయి ఏళ్ల క్రితం నిర్మించినట్లుగా తెలుస్తుంది. జడ్చర్ల పట్టణ పరిసర ప్రాంతాల్లో నీటి సమస్య తలెత్తినా ఈ కోనేరులో ఏ కాలంలో నైనా నీరు నిల్వ ఉండటం, ఆ నీటిలో ఔషధ గుణాలు కలిగి ఉండటం ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.

**మెట్ల మార్గంతోపాటు రోడ్డుమార్గం:** పెద్ద గుట్టపైకి వెళ్లేందుకు మెట్లదారి ఉంది. దాదాపు 12 వందలకు పైగా మెట్లను ఎక్కితేగాని గుట్టపై భాగానికి చేరుకోలేము. ఈ దారి గుండా వెళ్లేందుకు వృద్ధులు, పిల్లలు కొంత ఇబ్బంది పడతారు. అయితే పెద్దగుట్టపైన మిషన్ భగీరథ ట్యాంకులు ఏర్పాటు చేయడంతో గుట్టపైకి వాహనాలు వేళ్లేందుకు రోడ్డు మార్గం ఏర్పాటు చేశారు.


**శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి ఆలయానికి అనుబంధంము :** తెలంగాణ రాష్ట్రంలో పేరు గాంచిన మండల పరిధిలోని గంగాపూర్ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయానికి పెద్దగుట్టకు ప్రత్యేక బంధం ఉంది, పూర్వ కాలంలో గంగాపురం నుంచి బాదేపల్లి పెద్దగుట్ట పైకి సొరంగ మార్గం ఉండేదని పెద్దలు, చరిత్రకారులు చెబుతున్నారు.

**ప్రతి సంవత్సరం తప్పక దర్శించుకుంటాం :**



బాదేపల్లి పెద్దగుట్టపై గల శ్రీ రంగనాయక స్వామిని ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో తప్పక దర్శిం చుకుం టాము. నాకు ఊహ తెలిసినప్పటి నుంచి ప్రతి ఏటా శ్రావణ మాసంలో కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి శ్రీ రంగనాయక స్వామిని దర్శించుకోవడం ఆన వాయితీ గా వస్తోంది. స్వామి దర్శనానంతరం కుటుంబ సభ్యులతో కలిసి గుట్టపై గల ఆహ్లాదకర ప్రాంతంలో ఆనందంగా గడిపి సాయంత్రానికి ఇంటికి చేరుకుంటాము. అలాగే గుట్టపై గల కోనేరు నీటిని ఇంటికి తీసుకువచ్చి పూజా కార్యక్రమాలకు వాడుకుంటాము.

**- కుచ్చరకంటి సంతోషి కుమారి.**






## ఆర్‌బిఐ వారి సౌజన్యంతో జన్ సురక్ష క్యాంప్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) :** పేట మండల పరిధిలోని శాసనపల్లి గ్రామంలో ఎస్‌బిఐ కౌన్సిలర్లు అనసూయ, వెంకటేష్ నారాయణపేట బ్యాంక్ మేనేజర్‌తో కలిసి జన్ సురక్ష క్యాంపును నిర్వహించారు. గురువారం ఈ క్యాంపులో నిర్వాహకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ బీమా పథకాల గురించి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ లాంటి స్కీములను ప్రతి ఒక్కరూ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట బ్యాంక్ మేనేజర్, రిజినిస్ కౌన్సిలర్లు అనసూయ, వెంకటేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భా జా పా స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల మండల స్థాయి సమావేశం

**ఖిల్లా ఘనపురం 24, జులై (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో రాబోవు స్థానిక ఎన్నిక సన్నాహా మండల స్థాయి సమావేశం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్ ఆద్వర్యంలో స్థానిక పద్మశాలి కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ ,జిల్లా నాయకులతో కలసి పాల్గొన్నారు. అనంతరం మండల స్థాయి స్థానిక స్థంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమాన్ని ఉద్దేశించి అయ్యగారి ప్రభాకర్ మాట్లాడుతూ క్రమశిక్షణ గల నాయకులకు బిజెపి పార్టీ మంచి అవకాశాలు ఇస్తుంది అని ,రాబోవు స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు నాయకులు సంసిద్ధంగా ఉండాలని రాబోవు ఎన్నికల్లో ప్రజల మన్ననలు పొంది ఉన్న మాన పార్టీ నాయకుల కు స్థానికంగా ఉండే నాయకులు , అన్ని గ్రామాల కార్యకర్తలు కలసి మెలసి ఎన్నికలలో మంచి ఫలితాలు తీసుక రావడానికి నిబద్ధతో కృషి చెయ్యాలని బిజెపి మన పార్టీ నుండి బరిలో ఉండే వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని అన్నారు. సీత రాములు, మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్ ,ప్రధాన కార్యదర్శి గోపాల్ , సత్యనారాయణ, బి.జే.యం . మండల అధ్యక్షులు గోపాల్ కార్యదర్శి సాయి నాథ్, విక్రం, ఆశన్న,రాజు ,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బీఐకి నూతన బ్రాంచ్ మేనేజర్

**రాజాపూర్, జులై24(జనంసాక్షి) :** రాజాపూర్ మండల కేంద్రంలోని ఎస్ బీఐ బ్రాంచ్ మేనేజర్‌గా రాజేశ్వరి గురువారం రోజున బాధ్యతలు చేపట్టారు. రాజాపూర్ బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేసిన మధువాణి హైదరాబాద్ బదిలీ పై వెళ్ళగా, జడ్చర్ల బ్రాంచ్ నుండి రాజేశ్వరి ఇక్కడికి వచ్చారు. నూతన మేనేజర్ మాట్లాడుతూ మా బ్రాంచి లో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు భీమా చేసుకోవాలని సూచించారు.

## చారకొండ మండల కేంద్రంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**చారకొండ, జూలై 23(జనంసాక్షి)** చారకొండ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రానున్నదని దీమాను వ్యక్తం చేశారు. బాణాసంచాలు కాల్చి నినాదాలు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీందర్, నాయకులు యాతం శ్రీను, సవారీ జంగయ్య, కమలాకర్ రావు, యాదగిరి, బొమ్మరమౌని రమేష్, తన్నీరు రామకృష్ణ, అప్పల శేఖర్, సలీం, చండీశ్వర్, శ్రీను, బొడ్డు శ్రీశైలం, మధు, గిరి, వెంకటేష్, శ్రీను, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

